# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాప్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గాలలో,మండలాలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :333 (కాంప్లిమెంటరీ కాపీ) ఆదివారం 18 ఆగస్టు 2024 పేజీలు : 12

Digital Edition


## రాజీనామా చేసేంత తప్పు చెయ్యలే

కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య

ప్రజా గొంతుక డెస్క్



మైసూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (ముడా)కుంభకోణం కర్ణాటకలో ప్రస్తుతం కలకలం రేపుతోంది. ఈ కేసులో విచారణ ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను విచారించేందు రాష్ట్ర గవర్నర్ థావర్ చంద్ గహ్లోత్ అనుమతి మంజూరు చేశారు. దీంతో సీఎంకు రాజకీయంగా ఇబ్బందికర పరిస్థితులు ఎదురయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.అయితే ఈ పరిణామంపై తాజాగా సిద్ధరామయ్య స్పందించారు. తాను ఏ తప్పు చేయలేదని అన్నారు. తనపై విచారణకు ఆమోదిస్తూ గవర్నర్ తీసుకున్న నిర్ణయం రాజ్యాంగ వ్యతిరేకమని, చట్టానికి విరుద్ధమని మండిపడ్డారు. ఈ మేరకు శనివారం సీఎం మాట్లాడుతూ.. గవర్నర్ చర్యను కోర్టులో ప్రశ్నిస్తానని, తాను రాజీనామా చేసేంత తప్పు ఏం చేయలేదని పేర్కొన్నారు.మొత్తం కేబినెట్, పార్టీ హైకమాండ్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, లోక్సభ రాజ్యసభ ఎంపీలు నా వెంట ఉన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చివేయడానికి బీజేపీ, జేడీ(ఎస్) చేస్తున్న కుట్ర ఇది' అని విమర్శించారు.మరోవైపు ఈ వ్యవహారంపై చర్చించేందుకు సీఎం సిద్ధరామయ్య అధ్యక్షతన నేటి సాయంత్రం కర్ణాటక కేబినెట్ అత్యవసర సమావేశమవుతోంది. ఇదిలా ఉండగా గవర్నర్ అనుమతి మంజూరు చేయడాన్ని సవాల్ చేస్తూ కర్నాటక హైకోర్టును ఆశ్రయించే ఆలోచనలో సీఎం సిద్ధరామయ్య ఉన్నారు.

## ఎల్ఆర్ఎస్ పై తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం

ప్రజా గొంతుక డెస్క్



ఎల్ఆర్ఎస్ లే అవుట్స్, ప్లాట్స్ క్రమబద్ధీకరణకు మరో పొలిటికల్గా రచ్చరేపిన ఎల్ఆర్ఎస్ విషయంలో ఎట్టకేలకు ముందడగు పడింది. 2020లో క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తు చేసుకున్న వాళ్లకు మరో అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పేక మేడలు కాదు. ఇల్లీగల్ కన్స్ట్రక్షన్స్. నగరంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన అక్రమ కట్టడాల కూల్చివేతల పర్వం మొదలైంది.పొలిటికల్గా రచ్చరేపిన ఎల్ఆర్ఎస్ విషయంలో ఎట్టకేలకు ముందడగు పడింది. 2020లో క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తు చేసుకున్న వాళ్లకు మరో అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పేక మేడలు కాదు. ఇల్లీగల్ కన్స్ట్రక్షన్స్. నగరంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన అక్రమ కట్టడాల కూల్చివేతల పర్వం మొదలైంది. హైడ్రా ఆపరేషన్ అక్రమార్కుల వెన్నులో వణుకు పుట్టిస్తోంది.మరోవైపు లె -అవుట్ రెగ్యూలరైజేషన్ స్కమ్.. ఎల్ఆర్ఎస్ పై తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. లే అవుట్స్, ప్లాట్స్ క్రమబద్ధీకరణకు మరో ఛాన్స్ ఇచ్చింది. కాకపోతే కండీషన్స్ అప్లయ్. 2020 అక్టోబర్ 15లోపు దరఖాస్తు చేసుకున్న వాళ్లకే క్రమబద్ధీకరణ అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు సంబంధిత అధికారులు. 131, 135 జీవో నెంబర్ల ప్రకారం రాష్ట్రాల అక్రమ లే- అవుట్స్, ప్లాట్స్ రెగ్యూలరైజేషన్ కోసం 2020లో నియమ నిబంధనలు జారీ అయ్యాయి.2020 ఆగస్టు26 కన్నా ముందు రిజిష్టర్ చేసిన లే అవుట్లకు మాత్రమే ఎల్ఆర్ఎస్ వర్తిస్తుందని స్పష్టం చేశారు. గైడ్లైన్స్ 2020లోనే విడుదలైనా దరఖాస్తుల పరిశీలన గత జనవరి నుంచే మొదలైంది. ఇప్పటి వరకు 4లక్షల 28వేల 832 అప్లికేషన్లను స్క్రూట్నీ చేశారు. 60 వేల 2వందలకు పైచిలుకు దరఖాస్తులకు ఆమోద ముద్ర పడింది. తద్వారా ఫీజుల రూపేణ సర్కార్ ఖజానాలో 96 కోట్ల 60 లక్షలు జమయ్యాయి.

## పదేళ్లలో కేసీఆర్ రుణమాఫీ చేయలేకపోయాడు

ప్రజా గొంతుక డెస్క్



అధికారంలోకి వచ్చిన 8 నెలల్లోనే రుణమాఫీ చేశామని ఎంపీ చామల కిరణ్కుమార్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్లోని గాంధీభవన్లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ ఎందుకు రుణమాఫీ చేయలేదని ప్రశ్నించారు. 2018లో మరోసారి రుణమాఫీ మాట ఇచ్చి మర్చిపోయారని విమర్శించారు. 2023 వరకు రైతులు వారికి గుర్తురాలేదని చెప్పారు.భారాస హయాంలో మీరిచ్చిన రుణమాఫీ వడ్డీలకు కూడా సరిపోలేదు. రాజీనామా చేయాలని హరీశ్రావును అడిగితే నాటకాలాడుతున్నారు. తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. ప్రజలకు మీరు మంచి చేసి ఉంటే ఎన్నికల్లో భారాసను ఎందుకు ఓడించారు? మీ ప్రభుత్వంలో చీకటి జీవోలిచ్చి ఎంత కొల్లగొట్టారో తెలుసుకునేందుకే మాకు నెల రోజులు పట్టింది" అని చామల కిరణ్కుమార్ రెడ్డి తెలిపారు.

## ఉద్యోగుల బదిలీ కి మార్గదర్శకాలు జారీ

ప్రజా గొంతుక డెస్క్



ఉద్యోగుల బదిలీలకు సంబంధించి ఏపీ, ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. మొత్తం 12శాఖల్లో బదిలీలకు ఆమోదం తెలిపింది. ఆగస్టు 19 నుంచి 31వ తేదీ వరకు ఉద్యోగుల బదిలీలపై ఉన్న నిషేధాన్ని తాత్కాలికంగా నిలివేస్తూ ఆదేశాలు జారీ చేసింది. రెవెన్యూ, పంచాయితీ రాజ్, పురపాలక, గ్రామ వార్డు సచివాలయలు, గనులు, పౌర సరఫరాలు, అన్ని ప్రభుత్వ శాఖల్లోని ఇంజినీరింగ్ ఉద్యోగులు, దేవాదాయ, అటవీ, రవాణా, పరిశ్రమలు, విద్యుత్, వాణిజ్య పన్నులు, స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖలోని ఉద్యోగుల బదిలీలకు అనుమతిచ్చింది. మరోవైపు ఉపాధ్యాయులు, వైద్యారోగ్య సిబ్బంది బదిలీలకు దూరంగా ఉన్నారు. ప్రజా సంబంధిత సేవల్లో ఉండే శాఖల్లో మాత్రమే బదిలీలకు అనుమతించినట్లు ప్రభుత్వం పేర్కొంది. ఈ నెలాఖరు లోగా ఈ ప్రక్రియ పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఎక్సైజ్ శాఖలో బదిలీలకు సెప్టెంబర్ 5 నుంచి 15వరకు అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## ప్రధాని నరేంద్ర మోడీతో సీఎం చంద్రబాబు భేటీ

ప్రజా గొంతుక డెస్క్



ఏపీ సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోడీతో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. ఈ సమావేశంలో అమరావతి పునర్నిర్మాణానికి సీఎం చంద్రబాబు నిధులను కోరారు.అలాగే పోలవరం ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలని విన్నవించారు. రుణాలు రీ షెడ్యూల్ చేయాలని ప్రధాని మోడీని చంద్రబాబు కోరారు. అదేవిధంగా ఏపీ ఆర్థిక అంశాలపై చర్చించారు.


## మహిళా కమిషన్ ఎదుట విచారణ హాజరవుతా

ప్రజా గొంతుక డెస్క్

ఈనెల 24న తెలంగాణ మహిళా కమిషన్ ఎదుట విచారణకు హాజరవుతానని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఎనిమిది నెలల్లో రాష్ట్రంలో మహిళలపై జరిగిన అన్ని ఘటనల వివరాలు కమిషన్కు తెలియజేస్తానని చెప్పారు. తెలంగాణ భవన్ లో నేడు జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బహిరంగ క్షమాపణ చెప్పిన తర్వాత కూడా నోటీసులు ఇచ్చారన్నారు. తాను చట్టాన్ని గౌరవించే వ్యక్తినని, మహిళా ఎమ్మెల్యేలను సీఎం, కాంగ్రెస్ నేతలు అన్న మాటలను కూడా మహిళా కమిషన్ దృష్టికి తీసుకెళ్లనున్నట్టు కేటీఆర్ చెప్పారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను సుమోటోగా తీసుకున్న తెలంగాణ మహిళా కమిషన్ శుక్రవారం ఆయనకు నోటీసులు జారీ చేసింది. ఈ నెల 24న ఉదయం 11 గంటలకు వ్యక్తిగతంగా కమిషన్ ముందు హాజరుకావాలని ఆయనకు సూచించింది. ఈ మేరకు కమిషన్ 'ఎక్స్' ద్వారా వెల్లడించింది.



## సీతారామచంద్ర స్వామివారిని దర్శించుకున్న ఎంపీ బలరాం నాయక్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం మహబూబాబాద్ పార్లమెంట్ ఎంపీ పోరిక బలరాం నాయక్ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు, స్వామివారి పూజా కార్యక్రమాల్లో ఎంపీ బలరాం నాయక్ తో పాటుగా భద్రాచల శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు.మాజీ గ్రంధాలయ చైర్మన్ భోగాల శ్రీనివాసరెడ్డి,కాంగ్రెస్ నాయకులు తాండ్ర నరసింహారావు,ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు రాసమల రాము,అన్నేం రామిరెడ్డి, భూక్య రంగ, జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు దర్శి సాంబశివరావు,ఎన్ ఎస్ యు ఐ.నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు చింతరెల సుధీర్, సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షులు పిలక వెంకటరమణారెడ్డి,బూర్గంపాడు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు భజన సతీష్, మాజీ జెడ్పిటిసి బట్ట విజయ గాంధీ,అబిద్, మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు వసంతాల రాజేశ్వరి, తుమ్మల రాణి,ఒంగోలు దేవకి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు. తదితరులు పాల్గొన్నారు.

## కంకర తేలిన రోడ్డు నిర్మాణం పనులను పూర్తి చేయాలి



తెలుగుదేశం పార్టీ పక్షాన డిమాండ్
ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలోనే యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల మున్సిపాలిజటీలోనినూ మార్కండేయ దేవాలయం నుండి పి డబ్ల్యు డి రోడ్డు లింగారెడ్డి గూడెం తాళ్ల సింగారం కలిపేటటువంటి రోడ్ల నిర్మాణం అసంపూర్తిగా నిర్మాణం చేసి ఎంతోమంది ప్రయాణికులకు మూడు నెలల క్రితం నుండి కంకర పోసి ఇప్పటివరకు కూడా రోడ్డు నిర్మాణం పూర్తి చేయలేదు అనేకమంది ప్రయాణికులు స్లిపై ఎంతోమందికి గాయాలు కూడా జరిగినాయి. ఇక్కడ మోరి నిర్మాణము అసంపూర్తిగా చేసి నిధులను దుర్వినియోగం చేశారు. కానీ దీనిపై వెంటనే మున్సిపాలిటీ చైర్మన్, కమిషనర్ ప్రత్యేకమైనటువంటి శ్రద్ధ పెట్టి దీనిపై తగిన చర్యలు తీసుకోవాలి పూర్తి నిర్మాణం చేపట్టాలి చేయని ఎడల తెలుగుదేశం పార్టీ ద్వారా నిరసనలు రాస్తారోకోలు చేయడం జరుగుతుంది దీనిపై తక్షణమే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాము. మున్సిపల్ అధ్యక్షుడు సుంకరి జంగయ గౌడ్ ఆద్వర్యంలో నిర్వించగా ముఖ్యఅతిథిగా మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి బడుగు లక్ష్మయ్య గారు,మండల ప్రధాన కార్యదర్శి వర్కల వెంకటేశం గౌడ్,మున్సిపల్ ప్రధాన కార్యదర్శి సిలివేరు రాజు,మండల పార్టీ ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్, గోవిందా చారి,చెరుకు అశోక్ గౌడ్, గోషికా పాండు, యాట వెంకటేశం,పాశం రఘుపతి,సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలి



మహాత్మగాంధీ విగ్రహం ముందు నిరసన
వైద్యులు వైద్య సిబ్బంది కూడా సమాజంలో భాగమే
ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

ఈ నెల తొమ్మిదో తారీఖున కలకత్తాలోని ఆర్జీకర్ మెడికల్ కాలేజీలో పల్మనాలజీ డాక్టర్ మౌమిత దేవ్ నాథ్ నీ అతి క్రూరంగా హత్యాచారం చేసి హత్య చేసిన వారిపై ప్రభుత్వము తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని బాధితురాలు ఆత్మకు శాంతి కలగాలని మద్దతుగా యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల్ సామాజిక ఆరోగ్య కేంద్రం తరఫున వైద్యులు మరియు వైద్య సిబ్బంది కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నుండి గాంధీ పార్క్ వరకు ర్యాలీ నిర్వహించి సంఘీభావం తెలపడం జరిగింది. ఈ సందర్భంగా చౌటుప్పల్ కమ్యూనిటీ సెంటర్ సూపరిండెంట్ డాక్టర్ అలివేలు మాట్లాడుతూ డాక్టర్లపైన విధి నిర్వహణలో ఉన్న వైద్య సిబ్బంది పైన జరుగుతున్న దాడులు అమానుషమని చట్ట వ్యతిరేకమని వైద్యులు వైద్య సిబ్బంది కూడా సమాజంలో భాగమే అని వారి పట్ల వ్యతిరేక భావన ఉండకూడదని ఎవరైనా చట్టానికి వ్యతిరేకంగా దాడులు చేసినట్లయితే వారిని ప్రభుత్వం వెంటనే శిక్షించాలని కఠినమైన చట్టాలు తేవాలని వైద్యులకి వైద్య సిబ్బందికి 24 గంటల రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు

## మెడికో విద్యార్థినిపై అత్యాచార ఘటనను నిరసిస్తూ కొవ్వొత్తుల నిరసన




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

ఎన్.ఎస్.యు.ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు అజ్మీర సురేష్ నాయక్బెంగాల్ రాష్ట్రం కలకత్తా నగరంలో మెడికల్ విద్యార్థినిపై అత్యాచార ఘటనను నిరసిస్తు ఎన్.ఎస్.యు.ఐ నేషనల్ అధ్యక్షుడు వరుణ్ చౌదరి. ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఎడవల్లి వెంకటస్వామి ఆదేశానుసారం భద్రాద్రి జిల్లా అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్ ఆధ్వర్యంలో పోస్ట్ ఆఫీస్ ప్రాంతంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సురేష్ నాయక్ మాట్లాడుతూ మెడికో విద్యార్థిని అత్యాచార ఘటన దురదృష్టకరం అన్నారు. అత్యాచార ఘటనకు పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.యు.ఐ నాయకులు అబ్దుల్ హమీద్, షేక్ అజార్, కందాల విజయ్,మాలిక్ దీపక్,తరుణ్, రాచకొండ సాయి,షేక్ షాను,కాటి సందీప్,షేక్ సద్దాం,షేక్ ఇస్మాయిల్, మోహిన్,సమీర్, మజార్,తదితరులు పాల్గొన్నారు.

### ఎన్ని భాషలు నేర్చినా మాతృభాష ని మరువకూడదు

# అమీర్అలీ ఫౌండేషన్



(ప్రజా గొంతుక న్యూస్) (నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రతినిధి) షేక్ షాకీర్ //హాలియా//

నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గంఅనుముల మండలం హాలియా పట్టణం లో ప్రభుత్వ ఉర్దూ మీడియం స్కూల్ విద్యార్థులకి అమీర్అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు మాట్లాడుతూ ఉర్దూ భాష యొక్క ప్రాముఖ్యత వివరించారు.మరియు సేవా కార్యక్రమాలు నిర్వహించే అమీర్ అలి ఫౌండేషన్ ఛైర్మన్ చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయం అన్నారు.తదనంతరం అమీర్ అలీని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యులు కృష్ణమూర్తి,మౌలానా ఫిరాసత్ బేగ్,మస్జీద్ కమిటీ అధ్యక్షుడు షేక్ అన్వరుద్దీన్,మాజీ మండల కో అప్షన్ మెంబర్ బాబొద్దీన్, నీయోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు మజహర్, మండల మైనార్టీ నాయకులు నసీరుద్దీన్,మరియు ఉర్దూ పాఠశాల హెడ్ మాస్టర్ మైమూనా జబీన్,స్టాఫ్ నాజియ తబస్సుమ్,మరియు విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సైడ్ కాలువలపై దుకాణాలు ఏర్పాటు చేసిన వారికి నోటీసులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ చర్ల మండలం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల మండలం, చర్ల గ్రామపంచాయతి పరిధిలో గల అన్ని వీదులలో సైడ్ కాలువల పై దుకాణములు ఏర్పాటు చేసి వ్యాపారములు నిర్వహించుట వలన గ్రామపంచాయతి సిబ్బంది సైడ్ కాలువలు పూడిక తీయుటకు వీలు కావడం లేదు మీ దుకాణములకు వచ్చు వారు వాహనములు రోడ్లపై నిపుదల చేయుట వలన ప్రజలకు, వాహనదారులకు మరియు బాటసారులకు చాలా ఇబ్బందికరంగా ఉంటుంది, మీ దుకాణముల ముందు భాగమున బి.టి %డ% సి.సి రోడ్డు వరకు గ్రావెల్ పోయుట వలన వర్షము పడిన ప్రతిసారి రోడ్లపై నీరు ప్రవహించుట వలన రోడ్లు పూర్తిగా పాడయిపోతున్నాయి మరియు ప్రమాదాలు జరుగుచున్నవి. కావున ఈ నోటీసు ముట్టిన (10) రోజులలో సైడ్ కాలువల పై మీరు ఏర్పాటు చేసిన దుకాణములు మీరే స్వచ్ఛంధంగా తొలగించి గ్రామ పంచాయతికి సహకరించగలరు. లేని ఎడల మీపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని గ్రామపంచాయతీ అధికారులు తెలిపారు.

## అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) నూతన కమిటీలు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి//షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా//

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణం 11వ వార్డు కథాల్గూడ లో ఐద్వా పట్టణ కార్యదర్శి భూతం అరుణకుమారి నూతన వార్డు కమిటీలు వేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వార్డు కార్యదర్శి వరంగంటి సంధ్యారాణి, అధ్యక్షురాలు పర్వతం అంజమ్మ కమిటీ సభ్యులు సాలమ్మ, చంద్రమ్మ,జ్యోతి,అం మ్మ, పార్వతమ్మ,మరియమ్మ, లక్ష్మమ్మ, శారద పది మందితో కమిటీ వేయడం జరిగింది.

## కలకత్తా వైద్య విద్యార్థినిపై సామూహిక అత్యాచారాన్ని ఖండించండి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం కలకత్తాలో వైద్య విద్యార్థినిపై సామూహిక అత్యాచారం చేసి హత్య చేసిన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని పి డి ఎస్ యు ఆధ్వర్యంలో ఆర్ఆర్ వాహిని కాలేజీలో నిరసన కార్యక్రమం ఒక నిమిషం పాటు మౌనం పాటించారు.పిడిఎస్యు డివిజన్ కార్యదర్శి మునిగేలా శివ ప్రశాంత్ పాల్గొని మాట్లాడుతూ.మహిళలు విద్యార్థినీలు బస్సులో ప్రయాణ సందర్భంలో కూలీ అడ్డాలలో, నిర్మానుష ప్రాంతాలలో, విద్యాసంస్థలలో మార్కెట్, ప్రైవేట్ కంపెనీలలో ఎక్కడ చూసినా మహిళలు అభద్రతాభావానికి గురవుతున్నారని ఎప్పుడు ఎలాంటి సంఘటనలు జరుగుతాయో ఊహించలేని పరిస్థితుల్లో మహిళలు ఉన్నారని ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు చేసినా నిర్భయ చట్టాన్ని తీసుకువచ్చినా. అత్యాచార నిరోధక చట్టం పూర్తిస్థాయిలో అమలు చేయకపోతే ఇలాంటి దుర్మార్గపు సంఘటన నిలుపుదల చేయడం సాధ్యం కాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు యువకులు మత్తు మందు పదార్థాలకు లోనై విచక్షణారహితంగా వ్యవహరిస్తూ అత్యాచార సంఘటనలకు పాల్పడుతున్న వైనం అనేక సందర్భాలలో ఉన్నప్పటికీ ప్రభుత్వాలు గంజాయి,డ్రగ్స్, తక్షణమే తగు జాగ్రత్తలు తీసుకునే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. కలకత్తాలో సామ యొక్క అత్యాచారం జరిగిన వైద్య విద్యార్థిని కుటుంబానికి న్యాయం చేయాలని,అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. సెంట్రల్ ప్రొటెక్ట్ యాక్ట్ లాంటి చట్టాలను తక్షణమే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యార్థుల అంతా ఐక్యం చేసి ఉద్యమాల్ని చేపడతామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సమాజానికి కేటీఆర్ బహిరంగ క్షమాపణ చెప్పాలి

బ్రేక్ డ్యాన్సులకు అలవాటు పడ్డొళ్లే అట్ల మాట్లడుతరు
మహాదేవపూర్ మాజీ సర్పంచ్ మయూరి రాంప్రసాద్ గౌడ్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- మహిళలను దుర్భాషలాడిన కేటీఆర్ కేవలం ట్వీట్ చేసినంత మాత్రాన సరిపోదని, మహిళా సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని మహాదేవపూర్ మాజీ సర్పంచ్ మయూరి రాంప్రసాద్ గౌడ్ డిమాండ్ చేశారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ పథకాన్ని ఉద్దేశించి నిన్న పార్టీ మీటింగ్ లో తెలంగాణ మహిళలను బ్రేక్ డ్యాన్సులు, రికార్డింగ్ డ్యాన్సులు చేసుకొమ్మని అనటంపై మహిళలు బాధపడుతున్నారని శనివారం ఆమె ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగంగా చేసిన వ్యాఖ్యలకు బహిరంగంగానే మీడియా ముఖంగా క్షమాపణ చెప్పి ముక్కు నేలకు రాయాలన్నారు. బీఆర్ఎస్ నిరంకుశ విధానాలతో విసిగి వేసారిన ప్రజలు అధికారాన్ని దూరం చేసినా వారికి అహంకారం తగ్గ లేదని మహాదేవపూర్ మాజీ సర్పంచ్ మయూరి రాంప్రసాద్ గౌడ్ అన్నారు. మహాలక్ష్మి స్కీమ్ పై బీఆర్ఎస్ నాయకులు చిన్నచూపు చూస్తున్నారని, మహిళలు తమ పనుల నిమిత్తం జర్నీలు చేస్తున్నారని ఆమె గుర్తు చేశారు."క్లబ్బుల్లో, పబ్బుల్లో డ్యాన్సులు చేసిన చరిత్ర నీకుండవచ్చు గానీ, మహిళా సమాజాన్ని నోటికొచ్చినట్లు మాట్లాడితే తీవ్రపరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది' అని మహాదేవపూర్ మాజీ సర్పంచ్ మయూరి రాంప్రసాద్ గౌడ్ హెచ్చరించారు. సీఎం రేవంత్ రెడ్డి జడ్పీటీసీ నుంచి సీఎం స్థాయికి ఎదిగారని, అయ్య పేరు చెప్పుకొని విదేశాల నుంచి వచ్చి ఉద్యమ కారుల పొట్ట కొట్టి పదవులు పొందలేదని గుర్తు చేశారు.

## రైతు రుణమాఫీ తెలంగాణ రాష్ట్రంలో 64 లక్షల మందికి రైతులకు వర్తింపజేయాలి

సిపిఎం పార్టీ డిమాండ్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఐ ఎం మండల కమిటీ సమావేశము నిర్మల అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్ మల్లేష్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో రైతు రుణమాఫీ 64 లక్షల మందికి వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీని పూర్తిగా అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రైతులందరికీ కూడా రెండు లక్షల రుణమాఫీని మాఫీ చేస్తామని డిసెంబర్ 9వ తారీఖు నాడు ప్రకటించారు.కానీ ప్రస్తుత రుణమాఫీ చూస్తే మొదటిదఫా రెండవ దఫా మూడో దఫలో 40 శాతం మంది కూడా రుణమాఫీ కాలేదని అన్నారు. రుణమాఫీ కి 31 వేల కోట్లు అవసరము అవుతాయంటూ కాంగ్రెస్ పార్టీ క్యాబినెట్లో తీర్మానించిన్నారు. 17,934 కోట్లే విడుదల చేశారని అన్నారు. రుణమాఫీ కానటువంటి రైతులకు ఆధార్ కార్డు,రేషన్ కార్డు నిమిత్తం లేకుండా అందరికీ వర్తింప చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒకవేళ రైతులందరికీ రుణమాఫీ కాకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు వర్ధన్ సైదులు యాదవ్, రజిత, నిర్మల,బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ చేయడం ఆ ఇద్దరికి ఇష్టం లేదేమో కాంగ్రెస్ నేత అంతటి మల్లేష్ కీలక వ్యాఖ్యలు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- రైతు రుణమాఫీపై కాంగ్రెస్ నేత అంతటి మల్లేష్ కీలక వ్యాఖ్యలు చేశారు. శనివారం ఆయన నివాసంలో మీడియాతో మాట్లాడారు.రైతు రుణమాఫీ చేయడం బీఆర్ఎస్ ముఖ్య నేతలైన హరీష్ రావు, కేటీఆర్‌కు ఇష్టం లేదేమో అని అభిప్రాయపడ్డారు. వ్యవసాయం, రైతాంగానికి కాంగ్రెస్ ప్రాముఖ్యత ఇస్తోందని అన్నారు. రుణమాఫీ ప్రక్రియ ఇంకా పూర్తి కాలేదని చెప్పారు. రూ.2 లక్షలకు పైగా ఉన్న రుణాలను కూడా మాఫీ చేస్తామని అన్నారు.గతంలో కేసీఆర్ రుణమాఫీని ఆలస్యం చేయడం వల్ల ఎంతో మంది రైతులు ఆత్మహత్యలు చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని గుర్తుచేశారు. రుణమాఫీ కాని రైతులు జిల్లాల్లోని నోడల్ ఆఫీసర్‌కు దరఖాస్తు చేసుకోవాలని అని అన్నారు. కేంద్రంలోని బీజేపీ సర్కార్ తెచ్చి నల్ల చట్టాల వల్ల 700 మంది రైతులు చనిపోయారని తెలిపారు. ఇప్పటికీ నల్ల చట్టాలపై ప్రధాని మోడీ సమాధానం చెప్పలేదని అన్నారు. బీజేపీ పాలసీలు ఏనాడూ వ్యవసాయానికి గురించి లేవని వెల్లడించారు. కేవలం బడా పారిశ్రామిక వేత్తల కోసమే బీజేపీ తాపత్రయ పడుతోందని కాంగ్రెస్ నేత అంతటి మల్లేష్ అన్నారు

# ఏకశిలలో ఘనంగా రాఖీ సంబరాలు

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్

తుమ్మనపల్లి గ్రామ శివారులోని ఏకశిలా సీబీయస్ఇ పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ముందస్తు రాఖీ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. అలాగే నేను నీకు రక్ష ,నీవు నాకు రక్ష ,మనం ఇద్దరం కలిసి దేశానికి రక్షణ అని నినాదాలు చేస్తూ విద్యార్థినిలు రాఖీ కట్టారు మరియు పర్యావరణ పరిరక్షణలో భాగంగా చెట్లకూకూడా రాఖీలు కట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన చైర్మన్ తిరుపతి రెడ్డి విద్యార్థినిలు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి సోదరా భావం పెంపొందించుకొని పరస్పరం సహాయ సహకారాలు చేసుకుంటూ ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చిదురాల దినేష్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ దూడల నరేష్, స్టాఫ్ ఇంచార్జ్ శరత్ బాబు మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.




# కేటీఆర్ పై భగ్గుమన్న కాంగ్రెస్ శ్రేణులు

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



జమ్మికుంట గాంధీ చౌరస్తాలో పట్టణ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, పూదరి రేణుక శివకుమార్ గౌడ్. పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో,కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది.బస్సులో ప్రయాణించే మహిళలను కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన కేటీఆర్ పై కాంగ్రెస్ శ్రేణులు భగ్గు మన్నాయి. రాష్ట్ర కమిటీ డిసిసి ఇచ్చిన పిలుపు మేరకు హుజరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంఛార్జి. ఒడితల ప్రణవ్ బాబు నేతృత్వంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు నిరసన చేపట్టారు. కేటీఆర్ కు వ్యతిరేకంగా నినాదాలు చేసారు. కేటీఆర్ ఫ్లెక్సీని తగలబెట్టి మహిళలు తమ నిరసన వ్యక్తం చేసారు. అనంతరం కేటీఆర్ ఫ్లెక్సీని దహనం చేసారు. ఈ సందర్భంగా పూదరి రేణుక మాట్లాడుతూ ప్రజలు ఓడించి బుద్ధి చెప్పినా ఇంకా బీఆర్ ఎస్ నేతల తీరు మారలేదని విమర్శించారు. బస్సులో ఉచితంగా ప్రయాణిస్తున్న మహిళలకు బస్సులు పెంచి బ్రేక్ డ్యాన్సులు , రికార్డింగ్ డ్యాన్సులు చేసుకోమనండి అన్న కేటీఆర్ వ్యాఖ్యలపై ఆమె మండి పడ్డారు. మా కాంగ్రెస్ ప్రభుత్వం మహళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తే బీఆర్ఎస్ నాయకులు చూసి ఓర్వలేక పోతున్నారని అందుకే ఇలా వారి మనోభావాలు దెబ్బతినేలా కించ పరిచేలా వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటన్నారు. మహిళలను కించపరిచిన కేటీఆర్ వెంటనే బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ ముఖ్య నాయకులు జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు, సాయిని రవి, జిల్లా ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు మానుపాటి సూర్య, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్రం సతీష్ రెడ్డి,చిట్యాల శంకర్, పాపి రెడ్డి,లింగారెడ్డి, మండ అశోక్ గౌడ్, ముద్దమల్ల రవి, చిన్నింటి నాగేంద్ర, పాతకాల అనిల్, పంజాల అజయ్, బోనగిరి ప్రశాంత్, మహిళా నాయకులు, తోట సప్న.బుర్ర వాణి.పాత లావణ్య. కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి.




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్లో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఈ నెల ఆగస్టు 9వ తారీఖున పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో కోల్ కత్తాలో వైద్య విద్యార్థిని డ్యూటీలో ఉన్న సమయంలో కొంతమంది అగాంతకులు సామూహిక హత్యాచారానికి పాల్పడి హత్య చేసిన నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా పిడిఎస్ యు జిల్లా కోశాధికారి గణేష్ మాట్లాడుతూలి రోజురోజుకి మహిళలపై కామాంధుల అరాచకాలు పెరిగిపోతున్నాయని 78 సంవత్సరాలు ఈ స్వతంత్ర భారతదేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దిశా, నిర్భయ, ఫోక్సో ఇలా ఎన్ని చట్టాలు వచ్చినప్పటికీ ఎటువంటి రక్షణ లేదని చట్టాలన్నీ డబ్బున్న వారి చేతుల్లో చుట్టాలుగా మారుతున్నాయని తెలిపారు. తల్లి జన్మనిస్తే డాక్టర్లు పున:ర్జన్మణిస్తున్నారని అటువంటి డాక్టర్స్ పై లైంగిక వేధింపులు జరపడం చాలా బాధాకరమన్నారు. ఆగస్టు 9వ తేదీన వైద్య విద్యార్థిపై అత్యాచారం జరిగిన ఇంతవరకు ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు .ఈ మధ్యకాలంలోనే చాలా రాష్ట్రాలలో మరి తెలంగాణ రాష్ట్రంలో కూడా హత్యాచారాలకు పాల్పడుతూన్న కొందరు పెద్ద పెద్ద నాయకుల అండదండలతో బయటకు వస్తున్నారు కానీ వాళ్ల చేతులలో బలైపోతున్న విద్యార్థులకు మహిళలకు మాత్రం న్యాయం జరగకుండా పోతుందని పేర్కొన్నారు విద్యార్థులపై మహిళలపై అత్యాచారానికి పాల్పడిన ఎంత పెద్ద అండదండలు ఉన్న వారి పైన చర్యలు తీసుకోవాలన్నారు. హత్యాచారం చేసిన నిందితులకు వేరే వారు ఎవరు పైన అమ్మాయిలపైన మహిళలపైన అత్యాచారం చేస్తే ఈ విధంగా శిక్షలు ఉంటాయా అని తెలిసే విధంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అదేవిధ

## రుణమాఫీ కొద్ది మందికేనా ... పాశం గోపాల్ రెడ్డి..



ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు...

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు లక్షల రుణమాఫీ కేవలం కొద్ది మందికి మాత్రమే చేశాడని ఆగస్టు 15 లోపు పూర్తి రుణమాఫీ చేస్తానని దేవుని మీద ప్రమాణం చేసి మాట తప్పాడని మిగతా రైతులకు కూడా వెంటనే రుణమాఫీ చేయాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పాశం గోపాల్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు రైతు భరోసా, కల్యాణ లక్ష్మి, తాతకు అవ్వకు ఇద్దరికీ పింఛను, మహిళలకు 2500 ఇస్తానని మాట తప్పాడని అన్నారు , సిద్దిపేటలో హరీష్ రావు ఆఫీస్ పై దాడి చేయడం సిగ్గుచేటని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో మునుకుంట్ల రాజేష్ రెడ్డి, కూనూరి సైదిరెడ్డి, రఘుపతి రెడ్డి, కన్నెబోయిన అంజయ్య, ఆవుల కుమార్, ముడుసు నిశాంత్, తదితరులు పాల్గొన్నారు

# తృటిలో తప్పిన ప్రమాదం,



కార్ నుండి ఇంజన్ ఆయిల్ లీక్ అవ్వడంతో కారు నుండి భారీ పొగలు

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్

జమ్మికుంట స్థానిక బస్టాండ్ వద్దనున్న ఫ్లైఓవర్ బ్రిడ్జి పైన జమ్మికుంట నుండి హుజరాబాద్ వైపుగా వెళ్తున్న కారు అనుకోకుండా ఫ్లైఓవర్ బ్రిడ్జి పైన ఆగిన కారు నుండి ఇంజన్ ఆయిల్ లీక్ అవ్వడంతో ఇంజన్ వేడిగా ఉండటం వలన ఒక్కసారిగా కారు నుండి దట్టమైన పొగలు రావడం జరిగింది ,దీనితో చుట్టూరా ఉన్న ప్రజలు కారు ఎక్కడ పేలిపోతుందోననిఒక్కసారి భయభ్రాంతులకు లోన కారు నుండి దూరంగా వెళ్లారు. కార్ నుండి విపరీతమైన పొగలు రావడంతో కారు చుట్టూ ఏమి జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది.కారులో ఉన్న ఆయిల్ అయిపోవడంతో పొగలు తగ్గుముఖపడ్డాయి.దీంతో ఫ్లైఓవర్ పై ప్రయాణిస్తున్న ప్రయాణికులు ఊపిరిపించుకున్నారు.

## అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ దేవరకొండ శాఖ ఆధ్వర్యంలో నిరసన

ప్రజా గొంతుక ఆగస్టు 17 డివిజన్ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ దేవరకొండ శాఖ ఆధ్వర్యంలో శనివారం రోజున నగరంలో ఉన్నటువంటి పలు కళాశాలల విద్యార్థులతో కలకత్తా లో జూనియర్ డాక్టర్ అత్యాచారం మరియు హత్య చేసిన నిందితులని ఉరితీయాలని భారీ ర్యాలీ మరియు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో యలమల గోపీచంద్ మాట్లాడుతూ కలకత్తాలోని ఆర్జి కర్ మెడికల్ విద్యార్థి మౌమిత అత్యాచారానికి పాల్పడి హత్య చేసిన నిందితుడు సంజయ్ ని కఠినంగా శిక్షించాలని ఆ అత్యాచారంలో పలుబడ్డ ప్రతి ఒక్కరిని ఉరితీయాలని మరియు ఆ యొక్క వెస్ట్ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ఒక మహిళ అయి ఉండి ఈ యొక్క బెంగాలీ రాష్ట్రంలో గతంలో ఇలాంటి సంఘటనలు ఎన్నో చోటు చేసుకున్న మహిళలకు ఇలాంటి రక్షణ లేకుండా ప్రవర్తిస్తున్న ఈ యొక్క జూనియర్ డాక్టర్ కేసులో రాజకీయ నాయకులు పాత్ర ఉందని ఆరోపణలు కనిపిస్తున్నాయి మరియు ఆ కేసుని పట్టించుకోకుండా తప్పుదారులు పట్టిస్తున్న ఆ యొక్క రాష్ట్ర సీఎం రాజీనామా చేయాలని తెలియజేశారు.అలానే ఆ యొక్క కాలేజీలో అత్యాచారం హత్య జరిగిన స్థలంలో ఎవిడెన్స్ నీ కప్పిపుచ్చే విధంగా ఆ యొక్క కళాశాల ప్రిన్సిపల్ గుడిని దర్శనం చేయడం మరియు నిన్న జరిగిన స్వచ్ఛందంగా కొంతమంది డాక్టర్స్ నిరసన కార్యక్రమం సమయంలో కొంతమంది గుండాలని అందులో ఉంచి ఆ యొక్క పూర్తిగా ధ్వంసం చేసిన పరిస్థితి మనకు కనిపిస్తుంది. ఈ యొక్క కేసులో రాజకీయ పాత్ర మరియు పెద్దపెద్ద వ్యక్తుల పేర్లు ఉన్నాయని కేసును ముందుకు పోకుండా ఆపే కుట్ర ప్రయత్నం చేస్తున్నారు. కానీ ఆ యొక్క నిందితులని కఠినంగా ఉరితీసి జూనియర్ డాక్టర్ మౌనిత ఙజస్టిస్ చెయ్యాలని మరియు ఆమె కుటుంబాని ఆదుకోవాలని ప్రభుత్వానికి తెలియజేస్తూ ఈ యొక్క సమాజంలో ఇలా అత్యాచారం హత్యలు రోజుకు వేల సంఖ్యలో నమోదు అవుతున్నాయి అయినప్పటికీ ఇలాంటి సంఘటనలు జరగకుండా ఇప్పటికైనా ఈ యొక్క కేంద్ర ప్రభుత్వం గానీ రాష్ట్ర ప్రభుత్వాలు గానీ మహిళలపై వాళ్ల సేఫ్టీ చట్టాలను ప్రవేశపెట్టి ఇలా చేసిన నిందితులని వెంటనే కఠినంగా ఉరితీయాలని అఖిల భారత విద్యార్థి పరిషత్ డిమాండ్ చేస్తుంది అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నగర హాస్టల్స్ ఇంచార్జ్ అమితేష్ , నగర హాస్టల్ ఇన్చార్జ్ తులసి రామ్,శివశంకర్, హరీష్, లతీఫ్, విక్రమ్,శంకర్, వినయ్, అరవింద్ ,అనీల్ , విక్రమ్,తులసి,ప్రవీణ్, ఉమర్ ఫరూక్, ఆసిఫ్, అష్రఫ్, తదితరులు పాల్గొన్నారు.



# బెదిరిన హుజురాబాద్ రాజకీయం, కదిలిన అధికార యంత్రాంగం

హుజూరాబాద్ లో కొత్త రకమైన రాజకీయాలకు నాంది పలికిన సబ్బని వెంకట్

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



వెంకట్ స్పందిస్తేనే జరుగుతున్న పనులు, ఆయన దారిలో నడవడానికి ప్రయత్నిస్తూ, ఉనికి కోసం తాపత్రయ పడుతున్న నాయకులు కరీంనగర్ రాజకీయాల్లో ప్రజలలో వ్యక్తిగతంగా సబ్బని వెంకట్ ఇమేజ్ రోజు రోజుకి పెరుగుతూ పోతుంది, కారణం ఆయన ప్రజా సమస్యల మీద ముందు చూపులో స్పందించే తీరుతో పాటు విభిన్నమైన నాయకత్వగ్ కరిగ వక్తి వెంకట్ స్థానిక సమస్యల పట్ల విరస్కరించే ఆలోచన వ్యక్తిత్వంతో పాటు ఒక విజన వ్యక్తి ప్రజలకు మంచి జరిగి వ్యక్తిగత ప్రాథనం కోరుకుని నాయకులు వారి ఆరుదు. అందులో వెంకటే ప్రథముడు.'హుజరాబాద్ లో ఎవరికి ఏ ఆపద అపద వచ్చిన వచ్చిన అందరి ది కంటే ముందు స్పందిస్తున్నారు. ఆయన హుజురాబాద్ లో లో లో అడుగు పెట్టాడంటే మళ్ళీ ఏ రాజకీయ అలబడి దిగుతుందేమో అని నాయకులు ఆసక్తిగా ఎదురు రు చూస్తున్నారు.. హుజారాబాద్ మార్కెట్ అగ్నిప్రమాద విషయంలో వెంకట్ స్పందించిన తీరు సాయం ప్రకటించడం, చెప్పిన సమయానికి అనులు చేయడు. నేటి సమాజంలో సబ్బని మాత్రమే సాధ్యమైన ఆసాధారణమైన విషయం తరువాత హుజురాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా ఆయనకు చాల నుంచి ప్రజలు తమ సమస్యలు చెప్పుకోవడానికి ఆయన ఇంటి దగ్గర జనజాతరలా త వెళ్లడం సమస్యలు ఓపిల్లా నిని పరిష్కరించడ మాట ఇవ్వము జరిగింది. ఈ సంఘటనలతో నియోజకవర్గ ప్రజలలో.రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ పార్టీలలో, తీవ్ర చర్చనీయాంశంగా మారిన వెంకట్ స్పందిస్తేనే, జరుగుతున్న పసులు, ఆయన దారిలో నడుస్తున్న, ఉనికి కోసం తాపత్రయ పడుతున్న నాయకులుక్రితం హుజూరాబాద్, జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యుల కొరత, సదు తీవ్ర అంసత్వం పైన సబ్బని వెంకట్ స్పందించిన మెపినే అధికారులు 4 గురు వైద్యులను, కొన్ని బెడ్స్ ను కేటాయించడం! జరిగింది. ఇదంతా వెంకట్ స్పందించడం వల్లే జరిగింది. –కానీ ఈ పనిని రాజకీయ నాయకులు వారి ఖాతాలో చేసుకునే కుటిల రాజకీయం చేస్తున్నారు అని నియోజకవర్గ ప్రజలంతా చర్చింకుంటున్నారు... రాష్ట్రం లో ప్రభుత్వం ఏర్పడి, హుజరాబాద్ లో కాశిక్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచి నెలలు అయ్యింది. గత 9 నెలలుగా స్పందించని వారు సబ్బని వెంకట్ సామజిక మాధ్యమాల ద్వారా సమస్తును వైరల్ కొరత సదుపాయాలు కల్పించకపోవడం అధికారులువేయగానే పాత్రికేయలు కూడా వార్త ప్రచురించగానే వెంటనే స్థానిక ఎంఎల్ఏ, అధికారపార్టీ ఇంచార్జ్ మేము చేసాము అంటే మేము చేసాం అని పత్రిక ప్రకటనలు ఇచ్చుకుంటున్నారు. ఎలక్షన్‌సమయంలో చేయవల్సిన రాజకీయం ఇప్పుడు చేయకుండా, ప్రస్తుతం సబ్బని వెంకట్ కి ప్రజా సమస్యల పైన దృష్టి పెడితే బాగుంటుంది అని పలువురు ప్రజలు, సామజిక విశ్లేషకులుఅభిప్రాయపడుతున్నారు. అధికారుల స్పందన హర్షణీయం, కానీ 4 గురు డాక్టర్ల నియామకం సంతోషమే కానీ వారిలో, గుండె వైద్యుల నిపుణులు ఉన్నారా? సబ్బన్ వెంకట్ నియోజకవర్గ సమస్యల పైన జిల్లా కలెక్టర్, మెడికల్ ఆఫీసర్ స్పందన పట్ల సబ్బని వెంకట్ హర్షం వ్యక్తం చేసారు. కానీ 100 పడకల ఆసుపత్రికి 4 గురు డాక్టర్లను కేటాయిస్తే ఎలా?.వారితో పాటు ఒక గుండె వైద్యుడుని కనీసం జమ్మికుంట: హుజూరాబాద్ ఎదో ఒక ఆసుపత్రులలో నీ కాయించాలని కలెక్టర్ ను కోరాడు. ఇటీవల ప్రముఖ న్యాయవాది శ్యామ్ సుందర్ గుండెపోటుతో మృతిచెందడం తీవ్రంగా కలచివేసింది అని, అందుకే ఆయన వాయిస్ ఇవ్వాల్సిన అవసరం ఏర్పడింది అని తెలిపారు. సరైన సమయంలో హాస్పిటల్ వెళ్లినా, కార్డియాలిజిస్టు అందుబాటులో లేకపోవడం వల్లే శ్యామ్ మరణించారు. కావున ఇటువంటి సంఘటన వేరే వారికి పునభావృతం కాకుండా అధికారు చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

# క్రైస్తవ పితామహుడు విద్యావేత్త డా. విలియం కేరి భాతదేశానికి చేసిన సేవలు మరువలేనివి

సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్




ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: కోదాడ పట్టణం,మతానగర్ బి. సి. యం. కల్వరి వెలుగు చర్చ్ పాస్టర్ మాడ్గుల సుందర్ రావు ఆధ్వర్యంలో క్రైస్తవ పితామహుడు డా.విలీయం కేరి 263 వ జన్మదిన వేడుక ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ హాజరైమాట్లాడుతూ భారత దేశం నిర్మాణం నకు రూపాశిల్పి, ఆధునిక క్రైస్తవ ఉద్యమానికి పితామహుడు, తన జీవితమే ఒక సువార్త గా, డా విలియం క్యారీ ఆగష్టు 17, 1761 – జూన్ 9, 1834 ప్రముఖ ఆంగ్ల నాటక రచయిత, కవి, సమాజవాది, భాషానువాది, బహుభాషా వేత్త, విద్యావేత్త. తెలుగుభాషకు 'ఏ గ్రామర్ ఆఫ్ ది తెలింగ లాంగ్వేజ్' అనే పేరుతో 1814లో ఇంగ్లీషు వ్యాకరణం రచించిన వ్యక్తి అతను ఆంగ్లంలోకి రామాయణాన్ని అనువదించాడు.క్యారీ 1793లో కలకత్తా చేరుకున్నాడు. 1800 సం.లో కలకత్తా సమీపంలో శ్రీరామపూర్ లో బాప్టిష్టు మిషన్ నెలకొల్పడు. ఇది బెంగాలు సాంస్కృతిక చరిత్రలో ఒక ముఖ్య సంఘటన,ఈ మిషన్ వారు పాఠశాలలు స్థాపించి భారతీయులకు ఇంగ్లీషునేర్పారు.మొదటి న్యూస్ పేపర్ పెట్టిన వారు, బ్యాంక్ లు, పోస్ట్ ఆఫిస్ మొదట గా పెట్టటమే కాకా,ఒకప్పుడు సతీసహగమనము సంఖ్య అధికం కాగా ఆవిషయం పై ఉద్యమం చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి ఆపిన గొప్ప వ్యక్తి. రాజా రామమోహనరాయ్ సందర్శించగా క్యారీ ఆయనకు సగౌరవంగా స్వాగతం చెప్పి, బైబిల్ ప్రతిని ఆయనకు కానుకగా ఇచ్చాడు. స్కూల్ అభివృద్ధికోసం రామమోహనరాయ్ కొంత స్థలాన్ని దానంగా ఇచ్చారు.క్యారీ 1801లో కలకత్తాలోని ఫోర్ట్ విలియం కాలేజీలో బెంగాలీ సంస్కృతశాఖల అధిపతిగా నియమితుడైనాడు. ఆ రోజులలో ఆ కాలేజీ వివిధ యూరప్ పండితులు, భారతీయ విద్వాంసులూ కలుసుకొనే విద్యాకేంద్రంగా వాసికెక్కింది. వారి సహకారంతో క్రైస్తవమత గ్రంధాలను ప్రధానమైన భారతీయ భాషలలోకి అనువదించాలని క్యారీ తలపెట్టాడనీ.వీరు 1808లో న్యూటెస్ట్ మెంట్ ను సంస్కృతంలో ముద్రించారనీ . 1883 నాటికల్లా బైబిలు 33 భాషలలోకి అనువదించబడినదనీ .డా విలీయం క్యారీ క్రైస్తవ మతగ్రంధాలలోను జ్ఞానమును వ్యాప్తి చేయడానికి ఎక్కువ కృషిచేసాడనీ" అన్నాడు.ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా సి సి టి చైర్మన్, క్రైస్తవ నాయకులు పోకల అశోక్, కోదాడ నియోజకవర్గం అధ్యక్షులు రెవ. డా. వి. యెషయా, సూర్యాపేట పట్టణ పాస్టర్స్ పెలోషిప్ అధ్యక్షులు రెవ. ఇంజమూరి గాబ్రియేల్,చార్లెట్ హెూం ఆనాధ ఆశ్రమం వ్యవస్థాపకులు జాటోత్ దేవిడ్ రాజు, హుజూర్నగర్ సీనియర్ పాస్టర్ మాతంగి ఎలీషా,పాల్వాయి అజయ్,యువ నాయకులు మాడ్గుల రాహుల్ (గుండు)పాస్టర్ స్టేపెన్ పాల్, గంధం పాండు,నీలి హేమంత్,సంపత్, సందీప్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# కోల్ కతా మెడికోపై జరిగిన అత్యాచారం,హత్యను తీవ్రంగా ఖండిస్తున్నాం

లైంగిక దాడులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సీరియస్ గా తీసుకోవాలి

స్పెషల్ ట్రాక్ కోర్టుల ద్వారా శిక్షలను కఠినతరం చేసి తక్షణమే చర్యలు తీసుకోవాలి

జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) జాతీయ ప్రధాన కార్యదర్శి,తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య

ప్రజా గొంతుక ప్రతినిధి/వరంగల్:



పశ్చిమ బెంగాల్ రాష్ట్ర రాజధాని కోల్ కతా నగరంలో జూనియర్ డాక్టర్ పై జరిగిన అత్యాచారం, హత్యపై అసేతు హిమాచలం దిగ్భ్రాంతికి గురైందని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) నేషనల్ జనరల్ సెక్రటరీ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఆవేదన వ్యక్తం చేశారు.వరంగల్ నగరంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య మాట్లాడుతూ దేశంలో బాలికలపై,మహిళలపై రోజురోజుకు లైంగిక దాడులు పెరుగుతున్నాయని వీటిని కట్టడి చేయడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందుతున్నాయని ఆయన అన్నారు.ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా శిక్షలను వేగవంతం చేసి నిందితులను తక్షణమే శిక్షించాలని అభిప్రాయపడ్డారు.స్త్రీలను దేవతలుగా భావించే ఈ దేశంలో స్త్రీలపై జరుగుతున్న అఘాయిత్యాలపై శిక్షలు అమలు చేయడంలో ప్రభుత్వాలు జాప్యం చేయడం తగదని అన్నారు.ముక్తి ధర్మాన్ని నిర్వర్తించాల్సిన ఉన్నతాధికారులు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఆయన కోరారు.వీటిపై దేశవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా మృతురాలికి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఈసీ మెంబర్ గోరపూడి భాస్కరరావు,వరంగల్ జిల్లా అధ్యక్షులు నల్ల రవి కిరణ్,హనుమకొండ జిల్లా ఇన్చార్జి ఉచత శ్రీకాంత్,గ్రేటర్ వరంగల్ నాయకులు ఏకాంబరం చిరంజీవి,వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు నెహ్రూ నాయక్, కోమల శ్రీనివాస్,హనుకొండ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు పల్లెబోయిన మహేష్, నాయకులు ఓదెల రవికుమార్,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేషెంట్ల పట్ల అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలి.



జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే

యాదాద్రి భువనగిరి ఆగస్టు 17 ప్రజా గొంతుక ప్రతినిధి

వలిగొండ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం జిల్లా కలెక్టర్ హనుమంతు కె జెండాకే ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని. సందర్శించి ప్రతిరోజు వస్తున్న అవుట్ పేషెంట్ల వివరాలు, ల్యాబ్ లో నిర్వహిస్తున్న పరీక్షల వివరాలను పరిశీలించారు. వార్డులు తిరిగి పేషెంట్లతో ఏ సమస్యలపై ఆసుపత్రికి వచ్చింది అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం కాబట్టి సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, అందుబాటులో అన్ని రకాల మందులను, రాపిడ్ కిట్స్ సిద్ధంగా ఉంచుకోవాలని వైద్యాధికారులకు సూచించారు. ఆరోగ్య కేంద్రంలో పారిశుద్యపనులు పక్కగా నిర్వహించాలని, దోమల వ్యాప్తి నివారణకు అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు.ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్వర్ణలత, డాక్టర్ స్వామి, ఎంపీడీఓ జితేందర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# నూతన కాకతీయ గ్రాండ్ హెూటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్



ప్రజా గొంతుక ఆగస్టు 17 డివిజన్ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

కొండమల్లేపల్లిమండల పరిధిలోని సాగర్ రోడ్డు ప్రక్కన ఏర్పాటు చేసిన నూతన కాకతీయ గ్రాండ్ హెూటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై, కాకతీయ గ్రాండ్ హెూటల్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి,కాకతీయ గ్రాండ్ హెూటల్ షాప్ యాజమానికి శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, యువజన విభాగ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనలు పాటించని కోచింగ్ సెంటర్లు



ప్రజా గొంతుక ఆగస్టు 17 డివిజన్ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

ఎలాంటి ప్రభుత్వ గుర్తింపు లేకుండా నడిపిస్తూ విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్న కోచింగ్ సెంటర్లునిమ్మకు నిరెత్తినట్టు వ్యవహరిస్తున్న ప్రభుత్వ అధికారులుహాస్టళ్ల పేరుతో లక్షల ఫీజులు దండుతున్న కోచింగ్ సెంటర్లుతక్షణమే అధికారులు చర్యలు తీసుకొని కోచింగ్ సెంటర్లు మూసివేయాలిబిఆర్ఎస్వి దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణదేవరకొండ,కొండమాల్లెపల్లిలలో ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా కోచింగ్ సెంటర్లు నిర్వహిస్తున్నారని బిఆర్ఎస్వి దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ ఆరోపించారు. శనివారం ఆయన మాట్లాడుతూ..... ఎలాంటి ప్రభుత్వ గుర్తింపు లేకుండా పేద విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తూ కోచింగ్ సెంటర్ నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు.నిమ్మకు నిరెత్తినట్టు వ్యవహరిస్తున్న ప్రభుత్వ అధికారులు అని ఆయన అన్నారు. దేవరకొండ పట్టణంలో సైనిక్,నవోదయ,గురుకుల మరియు ఇతర కోచింగ్ పేరిట హాస్టల్ అని చెప్తూ దాదాపు ఒక విద్యార్థికి లక్ష అరవై వేల రూపాయలు వసూలు చేస్తున్నారని ఆయన తెలిపారు.తక్షణమే అధికారులు చర్యలు తీసుకొని కోచింగ్ సెంటర్లు మూసివేయాలి ఆయన డిమాండ్ చేశారు.

## మిషన్ భగీరథ కార్మికుడు సంతోష్ కుటుంబానికి అండగా నిలిచి ఆదుకోవాలి



ప్రజా గొంతుకు న్యూస్ ప్రతినిధి/ చర్ల మండలం

చర్ల మండల పరిధిలోని గొల్లకట్ట గ్రామానికి చెందిన మద్దిబోయిన సంతోష్ కుమార్ మిషన్ భగీరథ కార్మికుడు ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించడం జరిగిందని ఆ కార్మికుడు కుటుంబానికి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పార్టీ అండగా ఉంటుందని మండల కార్యదర్శి కొండ కౌశిక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెషిన్ భగీరథ కార్మికుడు మద్దిబోయిన సంతోష్ కుమార్ అనారోగ్యం తో ఇటీవల కాలంలో మరనించడం తో ఆయన కుటుంబం రోడ్డున పడిందని ఆ కుటుంబానికి న్యాయం జరగాలంటే తను కొనసాగిన మిషన్ భగీరథ ఉద్యోగాన్ని వారి కుటుంబానికే కేటాఇస్తే కనీసం పస్తులు లేకుండా బ్రతికే అవకాశం ఉంటుందని వారు తెలిపారు. మిషన్ భగీరథ యాజమాన్యం మొత్తం ఆ కుటుంబానికి అండగా నిలవాలని తద్వారా కార్మికుని కుటుంబాన్ని కాపాడుకోవాలని తెలిపారు. అందులో భాగంగానే మిషన్ భగీరథ సూపర్వైజర్ రామకృష్ణకు సమస్యతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందని తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ కుటుంబానికి న్యాయం జరిగేవిదంగా కృషిచేస్తానని ఇట్టి విషయమై పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిస్కారం అయ్యేవిధంగా చూస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఇఫ్ట్ మండల నాయకులు రెడ్డి, మోహన్, ప్రైవేటు కాంట్రాక్టర్స్ ఔట్సోర్సింగ్ మిషన్ భగీరథ యూనియన్ నాయకులు సుందరి సురేష్ , మిషన్ బగీరథ కార్మికులు వినయ్, రాజేష్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ జనగామ శాఖ ఆధ్వర్యంలో వెస్ట్ బెంగాల్ సీఎం దిష్టిబొమ్మ దగ్ధం



ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ జనగామ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర శాఖ పిలుపు మేరకు కోల్కతాలోని ఆర్జీ కేర్ మెడికల్ కళాశాలలో డాక్టర్ మౌమీత అనే మహిళపై జరిగినటువంటి హత్యాచారాన్ని ఖండిస్తూ వెస్ట్ బెంగాల్ సీఎం మమత బెనర్జీ దిష్టిబొమ్మ దహనం చేశారు.తదనంతరం జిల్లా కన్వీనర్ తోట హృతిక్ సాయి మాట్లాడుతూ వెస్ట్ బెంగాల్ లోని సీఎం ఒక మహిళ ఉండి కూడా ఆ రాష్ట్రంలో అమ్మాయిలకు మహిళలకు ఎలాంటి రక్షణ లేకుంటే ఇంకా సీఎం కు విలువ ఏం ఉందన్నారు.వెంటనే ఆ సీఎం రాజీనామా చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుందని అన్నారు.మౌమీత అనే అమ్మాయి అత్యాచారంపై నిందితులు తెలిసి కూడా వారిని శిక్షించడానికి ఎందుకు ఆ యొక్క రాష్ట్ర ప్రభుత్వం వెనకాడుతుంది అని అన్నారుఇప్పటికైనా ఆ యొక్క నిందితులను శిక్షించి మామితకు న్యాయం చేయాలని అన్నారు.లేనియెడల ఆ సంఘటనపై న్యాయం జరిగే వరకు కూడా ఏబీవీపీ నుండి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుంటుపల్లి కార్తీక్,నితీష్,వంశీ,జిల్లా టెక్నికల్ సేల్ కన్వీనర్ హర్షవర్ధన్,పట్టణ కార్యదర్శి మూలక రాకేష్,గన్నవరం మహేందర్,వీరేందర్,అరవింద్,గణేష్,నరేష్,ఉదయ్,రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## రోజు కూలివారి వేతనాలు పెంచాలి.అల్వాల రవికుమార్

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 17 చిక్కిరి శ్రీకాంత్

మహేశ్వరం మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కూలిరేట్ల ఏర్పాటు సభలో మాట్లాడుతున్న అల్వాల రవికుమార్ భువన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామ్మోహన్ సిఐటియు జిల్లా కోశాధికారి కవిత సిఐటియు మహేశ్వరం మండల కన్వీనర్ శేఖర్ సంఘం అధ్యక్షులు స్వర్ణగంటి చంద్రయ్య జోరల శ్రీశైలం కటికల శంకర్ పేయ్యల రవి కానాపురం చెన్నయ్య కానాపురం రాజు జి రాములు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు




## చదువుతోనే ఉన్నత స్థాయి...



విద్యార్థులు జీవితంలో స్థిరపడాలి అంటే ఉన్నత చదువులు చదవాలి
గోరిగడ్డ తాండ పాఠశాలలో మానవత్వంతో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ
మండల ఎస్టి సెల్ అధ్యక్షులు రాంబాలచందర్

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం కుసుమ సముద్రం గ్రామ పరిధిలోని గోరిగడ్డ తాండ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్స్ మండల ఎస్టి సెల్ అధ్యక్షులు రాంచందర్ మానవత్వ హృదయంతో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని జీవితంలో స్థిరపడాలని ఆశీర్వదించారు.అదేవిధంగా విద్యార్థులు చదువుతోనే ఉన్నత స్థాయి లభిస్తుందని అన్నారు.పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల చేత విద్య బోధన నిర్వహించడం జరుగుతుంది కాబట్టి విద్యార్థులు కష్టపడి ఉన్నత లక్ష్యాలను అధిరోహించాలని అన్నారు.మీ తల్లిదండ్రులు పడిన కష్టాలను గుర్తుచేసుకొని అ బాధలు మీరు పడకుండా క్రమశిక్షణతో మెలగి, పట్టుదలతో అనుకున్న గమ్యాలను సాధించాలని పేర్కొన్నారు.అదేవిధంగా ఈ వర్షాకాలంలో విద్యార్థులు అప్రమత్తంగా ఉండి సీజనల్ వ్యాధులు రాకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం అంబిదాస్,విద్యార్థులు, తదితరులు ఉన్నారు.

## డాక్ట్రేట్ తీసుకున్న దళిత సన్మానం



ప్రజా గొంతుక ఆగస్టు 17 డివిజన్ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

గౌరవ డాక్టరేట్ తీసుకున్న దళిత రత్న.బుర్రి వెంకన్న సన్మానించిన టి జి ఎం ఆర్ పి ఎస్ మండల నాయకులు ఆల్ ఇండియా సమత సైనిక్ దళ్ నియోజకవర్గ ఆఫీసు కొండమల్లి పల్లి లో .టి జి ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షులు అన్నపాక సంజీవ. ప్రదన కార్యదర్శి ఎర్ర ప్రసాద్ ఆధ్వర్యంలో డాక్టర్ బుర్రి వెంకన్న మర్యాదపూర్వకంగా కలిసి బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రం పటాన్ని బహుకరణ చేసి శాలువతో సన్మానించారు ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా సమత సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దళిత రత్న మద్దిమడుగు బిక్షపతి పాల్గొన్నారు వారు మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి యువతను చైతన్య పరుస్తూ భారత రాజ్యాంగ హక్కులు పూర్తిస్థాయిలో తెలియపరుస్తూ అవగాహన సదస్సు నిర్వహిస్తూ జాతీయస్థాయిలో ఎన్నో అవార్డులు పొంది ఇప్పుడు డాక్టరేట్ తీసుకోవడం చాలా సంతోషకరమని వారు హర్షం వ్యక్తం చేశారు ఆల్ ఇండియా సమతా సైనిక దళ్ అన్ని ప్రజాసంఘాలను కలుపుకొని భారత రాజ్యాంగ హక్కుల ప్రతి పౌరుడికి అందే విధంగా నిరంతరం పనిచేస్తుందని వారు గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో అన్యపాక సంజీవ. జెడ చంటి దర్శనం దేవా ఎలిమినేటి చిన్న యాదయ్య వ స్కుల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

## 2 లక్షల రుణమాఫీ హర్షం

మా తండను గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయడం అభినందనలు
స్థానిక సంస్థల ఎన్నికలు మా నూతన గ్రామంచాయతీలోనే జరిపించాలి
సీఎం రేవంత్ రెడ్డికి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం
జిల్లా నాయకులు సాల్విద్ విట్టల్ నాయక్

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం సాల్విద్ గ్రామ పరిధిలోని దీప్ల నాయక్ తాండలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం మూడవవిడతలో 2 లక్షల రుణమాఫీ చేసినందుకు జిల్లా నాయకులు సాల్విద్ విట్టల్ నాయక్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డికి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మా మా తండను నూతన గ్రామ పంచాయతీగా మార్చడానికి గవర్నర్ దగ్గరి నుంచి గెజిట్ తీసుకురావడం గొప్ప విషయం అని అన్నారు. ముఖ్యంగా దీనిని అధికారికంగా ప్రకటించి స్థానిక సంస్థల ఎన్నికలు మా నూతన గ్రామంచాయతీలోనే జరిపించాలని తెలిపారు.అదేవిధంగా ఈ విషయం పైన గ్రామస్తులు కృతజ్ఞతలతో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి,సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మాణిక్యమ్మ,గ్రామస్తులు సురేష్,బలుపవర్,శంకర్,గోపాల్, మంగేస్,వార్డ్ సభ్యులు రాములు దశరథ్,కిషన్,బబ్లూ,సోను,వెంకట్, పాల్గొన్నారు.



మండలంలోని గోపరాజుపల్లి గ్రామానికి చెందిన నిరుపేద ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన విద్యార్థి అజయ్ కుమార్ కృత్రిమ కాలు ఏర్పాటుకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ ఒక లక్ష యాబై వేల రూపాయల ఎల్వోసి అందజేశారు.గానుగు పహాడ్ గ్రామానికి చెందిన మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు గుర్రం సిద్దిరాములు కుటుంబానికి 5 వేల రూపాయల వ్యక్తిగత ఆర్థిక సహాయం అందించారు.

ప్రజా గొంతుక న్యూస్/జనగామ రూరల్:



## రాజీవ్ గాంధీ పంచాయతీ సంఘటన నాగర్ కర్నూల్ శాఖ వారి ఆధ్వర్యంలో




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- రాజీవ్ గాంధీ పంచాయతీ సంఘటన నాగర్ కర్నూల్ శాఖ వారి ఆధ్వర్యంలో సర్వోదయ సంకల్ప శిబిరం మన్ననూర్ లోని అటవీశాఖ వారి ఈసీ సెంటర్ లో రెండు రోజుల పాటు నిర్వహించిన పంచాయతీరాజ్ చట్టాలు 73,74 అమెండ్మెంట్ కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిన విధానాలను ప్రజల్లోకి ఏ రకంగా తీసుకెళ్లాలి జరుగుతున్న పరిణామాలను గాంధీయ మార్గంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రతి పనిని ప్రజల్లోకి ఏ రకంగా తీసుకెళ్లాలని ఉద్దేశంతో రెండు రోజుల శిక్షణ తరగతులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మొదటిరోజు ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పాల్గొనడం జరిగింది. రెండు రోజుల పాటు కార్యక్రమాన్ని నిర్వహించిన వారిలో ఆర్.జి.పి.ఆర్.ఎస్ జాతీయ కోఆర్డినేటర్ తెలంగాణ ఇంచార్జ్ కిరణ్ ముగబస,తెలంగాణ రాష్ట్ర చైర్మన్ రాచమల్ల సిద్దేశ్వర్, తెలంగాణ జోనల్ కోఆర్డినేటర్ జావేద్, నాగర్ కర్నూల్ జిల్లా చైర్మన్ వి.చత్రు నాయక్,మాజీ ఎంపీపీలు, మాజీ ఎంపీటీసీలు,మాజీ సర్పంచులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ అయ్యింది సగం మాత్రమే మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 17 చిక్కిరి శ్రీకాంత్

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహేశ్వరం నందు 799 మంది రైతులు రూ. 4.97,28,432/- అక్షరాల "నాలుగు కోట్ల తొంబై ఏడు లక్షల ఇరవై ఎనిమిది వేల నాలుగు వందల ముపై రెండు రూపాయలు" రుణం తీసుకోగామొదటి విడతలో 284 మంది రైతులకు రూ.1,40,00,000/- అక్షరాల "ఒక కోటి నలబై లక్షల రూపాయలు మాత్రమే రుణ విముక్తి కలిగింది.రెండో విడతలో 123 మంది రైతులకు రూ.88,00,000/- అక్షరాల"ఎనభై ఎనిమిది లక్షల రూపాయలు" మాత్రమే రుణ విముక్తి కలిగింది.మూడో విడతలో 49 మంది రైతులకు రూ.35,16,926/- అక్షరాల "ముపై ఐదు లక్షల పదహారు వేల తొమ్మిది వందల ఇరవై ఆరు రూపాయలు" మాత్రమే రుణ విముక్తి కలిగింది.ఇప్పటివరకు మాఫీ అయిన రుణం కాస్త మిత్తి కలుపుకొని రూ. 2,63,16,926/- అక్షరాల రెండు కోట్ల అరవై మూడు లక్షల పదహారు వేల తొమ్మిది వందల ఇరవై ఆరు రూపాయలు" మాత్రమే మొత్తం రుణంతో పోల్చితే వచ్చింది సగం కూడా కాదు.ఇంకా రుణమాఫీ కానీ రైతులు 343 మంది ఉన్నారు దాదాపుగా రూ.2,50,00,000/- అక్షరాల "రెండున్నర కోట్ల రూపాయలు కావల్సి ఉంది.ఇది మా మహేశ్వరం పిఎసిఎస్ పరిస్థితి.కాడమోని ప్రభాకర్ పి.ఎ.సి.ఎస్ డైరెక్టర్ మహేశ్వరం మండలం



# ఎవరి సంస్కారం ఏంటో అందరికీ తెలుసు.. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

బీఆర్ఎస్ మహిళా నేతలు ఫైర్..
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 17 చిక్కిరి శ్రీకాంత్



కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై బీఆర్ఎస్ మహిళా నేతలు తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు. కేటీఆర్, హరిష్ రావులు టార్గెట్‌గా కాంగ్రెస్ చేస్తున్న కామెంట్స్‌కు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. శనివారం నాడు ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునితా లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ వాని దేవి ప్రెస్‌మీట్‌లో మాట్లాడారు. కాంగ్రెస్ నేతలపై తీవ్ర విమర్శలు చేశారు. తొలుత సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. కేటీఆర్ వ్యాఖ్యలపై కావాలనే రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. పొరపాటున మాట్లాడానని హుందాగా మహిళలకు క్షమాపణలు చెప్పారని గుర్తు చేశారు. కేటీఆర్ సంస్కారం గురించి కేసీఆర్‌పై మంత్రి సీతక్క మాట్లాడుతున్నారని.. కేసీఆర్ నేర్పించిన సంస్కారం ఏంటో కేటీఆర్ చెప్పిన క్షమాపణతో అర్థం అవుతోందని సబిత కౌంటర్ ఇచ్చారు.రాష్ట్రంలో విద్యార్థులు, మహిళలపై జరుగుతున్న హత్యాచారాలపై మహిళా మంత్రులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారామె. షాద్ నగర్ ఘటనపై మహిళా కమీషన్ ఎందుకు స్పందించడం లేదని సబితా ఇంద్రారెడ్డి ప్రశ్నించారు. అసెంబ్లీలో తమపై ముఖ్యమంత్రి చేసిన కామెంట్స్‌పై ఏం సమాధానం చెబుతారని నిలదీశారు. పొరపాటున మాట్లాడానని ముఖ్యమంత్రి కనీసం మాటనైనా చెప్పకుండా రాక్షసానందం పొందారని సీఎం రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. సంస్కారవంతులు ఎవరో.. సంస్కారం హీనులు ఎవరో ప్రజలు చూస్తూనే ఉన్నారన్నారు. సీతక్క మీద సోషల్ మీడియా ట్రోల్స్‌పై స్పందించిన సీఎం.. తమపై చేసిన కామెంట్స్‌పై ఎందుకు స్పందించలేదని సబిత ప్రశ్నించారు.మహిళల రక్షణపై శ్రద్ధ పెట్టండి..కేటీఆర్‌పై మాటల దాడి.. హరీష్ రావు క్యాంప్ కార్యాలయంపై దాడిని ఖండిస్తున్నామన్నారు సునీతా లక్ష్మారెడ్డి. అసెంబ్లీలో ప్రభుత్వాన్ని ఇద్దరూ నిలదీసినందుకే వారిపై దాడి చేస్తున్నారని ఆరోపించారు. మహిళల విషయంలో కేటీఆర్ మాట దొర్లడంతో సారీ కూడా చెప్పారన్నారు. రాజకీయ లబ్ధి కోసం మహిళా మంత్రులు, కాంగ్రెస్ నేతలు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. అసెంబ్లీలో కౌశిక్ రెడ్డితో సీతక్కకు సారీ చెప్పించామని గుర్తు చేశారు. కానీ, అదే అసెంబ్లలో తమను అవమానించిన సీఎం కనీసం క్షమాపణ చెప్పలేదని విమర్శించారు. రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని సునీతా లక్ష్మారెడ్డి విమర్శించారు. హరీష్ సవాల్‌తోనే రైతులకు రుణమాఫీ చేశారన్నారు. పూర్తి రుణమాఫీ చేయకుండానే చేశామని చెబుతున్నారని దుయ్యబట్టారు. మహిళా కమీషన్ సుమోటోగా తీసుకోవాల్సిన అంశాలు చాలా ఉన్నాయన్నారు. మహిళా భద్రత, షీ టీమ్స్ ఎక్కడ పోయాయని ప్రశ్నించారు. ముందుగా మహిళల రక్షణపై శ్రద్ధ పెట్టండని ప్రభుత్వాని హితవు చెప్పారు సునితీ లక్ష్మారెడ్డి.అవన్నీ డైవర్ట్ రాజకీయాలు..కాంగ్రెస్ నేతలు డైవర్ట్ రాజకీయాలు చేస్తున్నారని ఎమ్మెల్సీ వాణి దేవి విమర్శించారు. మహిళ విషయంలో కేటీఆర్ పొరపాటుగా కామెంట్స్ చేశారని.. ఆ వెంటనే క్షమాపణలు కూడా చెప్పారని గుర్తు చేశారు. ఏ మనిషైనా తప్పులు చేస్తారని.. దొర్లిన తప్పులకు హుందాగా కేటీఆర్ క్షమాపణలు చెప్పారన్నారు. చిన్న విషయాలను పెద్దగా చేయొద్దని కాంగ్రెస్ నేతలకు వాణి దేవి హితవు చెప్పారు. హరీష్ రావు ఇంటిమీద దాడి చేయడం ఏంటి? అని కాంగ్రెస్ నేతల తీరుపై మండిపడ్డారు. చిల్లర రాజకీయాలు మాని.. విద్యారంగ సమస్యలు పట్టించుకోవాలని ప్రభుత్వానికి సూచించారు..


# వైద్య విద్యార్థిని అత్యాచారం చేసిన నిందితుల్ని వెంటనే ఉరి తీయాలి

ప్రజా గొంతుక న్యూస్/ పెద్దపల్లి



విధులు నిర్వహిస్తున్న డాక్టర్ పై సభ్య సమాజం తలదించు కునే విధంగా అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి కలకత్తా నగరంలో డ్యూటీలో ఉన్న డాక్టర్ పై కొందరు దుండగులు చేసిన అత్యాచార నిందితులను గుర్తించి వారికి ఉరిశిక్ష విధించాలని ఎ ఐ స్ ఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్ స్టాలిన్ డిమాండ్ చేశారు.సెంట్రల్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలు చేయాలని,మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలన్నారు.వైద్య విద్యార్థిని కుటుంబాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నిత్యం ఏదో ఒక చోట మహిళలపై అగాయిత్యాలు జరుగుతున్న ప్రభుత్వాలు ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్నాయని ఆయన విమర్శించారు. మహిళలపై దాడులు శిక్షించుటకు ప్రత్యేక చట్టాలు రూపొందించాలని శ్రీకాంత్ స్టాలిన్ ఒక ప్రకటనలో తెలిపారు.

# జీతాలు ఇచ్చేది ఎప్పుడో ?



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- అచ్చంపేట పట్టణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న డాటా ఎంట్రీ ఆపరేటర్లకు పది నెలల నుంచి జీతాలు రాక అవస్థలు పడుతున్నారు.ప్రతి నెలా జీతాలు రాక కుటుంబాలు గడువక అప్పుల పాలయ్యామని పలువురు ఈ ఆపరేటర్లు వాపోతున్నారు. అద్దె ఇంట్లో ఉండే తాము నెల అద్దెలు,తమ పిల్లల స్కూల్ ఫీజులు చెల్లించలేక అవమానాలకు గురవుతున్నామని విచారం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా అధికారయంత్రాంగం తక్షణం స్పందించి తమకు రావాల్సిన పెండింగ్ లో ఉన్న పది నెలల వేతనాలను చెల్లించాలని జిల్లాలోని ఆపరేటర్లు కోరుతున్నారు.

# నగరాభివృద్ధి పనులను త్వరితగతిన గ్రౌండ్ చేయాలి. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక న్యూస్/రామగుండం





కార్పొరేషన్ రెవెన్యూ పెంచే దిశగా పక్కా కార్యాచరణ అమలు.ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను 3 నెలలో పరిష్కరించాలి.రామగుండం కార్పొరేషన్ లో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్.రామగుండం నగర అభివృద్ధి పనులను త్వరితగతిన గ్రౌండ్ చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం కార్పొరేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీతో కలిసి విస్తృతంగా పర్యటించారు. రామగుండంలోని 14వ డివిజన్ లక్ష్మీపురంలో ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులు వివరాలు మొబైల్ యాప్ లో నమోదు చేసే ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మూడు నెలల వ్యవధిలో ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులు పరిష్కరించాలని, ముందుగా ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల పూర్తి వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు రామగుండం లోని రమేష్ నగర్ లో ఉన్న మహాత్మ జ్యోతి బాపూలే బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. అక్కడ విద్యార్థినులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గమనించిన కలెక్టర్ గురుకులాన్ని మరో భవనానికి షిఫ్ట్ చేయాలని, సమీపంలో మరో అద్దె భవనం చూడాలని అధికారులకు సూచించారు. గురుకులాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కార్పొరేషన్ తరపున సంపూర్ణ సహకారం అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు.అనంతరం రామగుండం పురపాలక భవనాన్ని సందర్శించిన కలెక్టర్ తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (టి.యూ.ఎఫ్.ఐ.డి.సి) నిధుల ద్వారా చేపట్టిన నగరాభివృద్ధి పనులను త్వరితగతిన గ్రౌండ్ చేయాలని అధికారులను ఆదేశించారు. నగరంలో నూతనంగా చేపట్టిన రోడ్ల , డ్రైయిన్ల నిర్మాణానికి సంబంధించి నిర్దిష్ట ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. నగరపాలక సంస్థ ఆదాయం పెంచే విధంగా ప్రతిష్ట కార్యాచరణ అమలు చేయాలని, ఆస్తి పన్ను బకాయిలను పూర్తిస్థాయిలో వసూలు చేయాలని కలెక్టర్ సూచించారు.అంతకు ముందు అంతర్గాం మండలం కుందనపల్లి గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ సందర్శించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట రామగుండం మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, ఎస్ఈ శివానంద్, ఈఈ రామణ్, రెవెన్యూ ఇంచార్జి రాజలింగం, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంతటి వారైనా నిందితులను కఠినంగా శిక్షించాలి సుశ్రుత గ్రామీణ వైద్యులు



ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ ( ఎం)



ఆత్మకూరు మండల కేంద్రంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షులు వంగ శ్రీనివాస్ , మండల ప్రధాన అంబటి రాజయ్య విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని కోల్ కతాలో గల ఆర్ జి కార్ వైద్యశాలలో జూనియర్ వైద్యురాలు పైన జరిగిన అత్యాచార , హత్య ఘటనను సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం ఆత్మకూరు మండలం తరుపున చనిపోయిన జూనియర్ డాక్టర్ కి సంతాపం తెలుపుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు . నిందితులు ఎంతటి వారైనా ప్రభుత్వం వారిని కఠినంగా శిక్షించాలని విజ్ఞప్తి చేశారు . వైద్యులకు రక్షణ లేకపోతే ప్రజల ప్రాణాలను ఎట్లా కాపాడాలని అన్నారు . ఎంతో ఉజ్వల భవిష్యత్ ఉన్న జూనియర్ వైద్యురాలిపై కామాంధులు అత్యాచారం చేసి పాశవికంగా హత్య చేయడం సభ్య సమాజం సిగ్గుపడాల్సిన విషయమన్నారు . సమస్య ఏ రాష్ట్రం అయిన అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు , కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి నిందితులకు వేసే శిక్ష ఇలాంటి పనులు చేసే వారికి గుణపాఠం వచ్చేలా శిక్ష వేయాలని కోరారు . ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారి పిలుపుతో వారికి సంపూర్ణ మద్దతు ఇస్తూ నిందితులకు శిక్ష పడేదాక కలిసే పోరాటం చేస్తామని అన్నారు . భవిష్యత్తు లో వైద్యుల జోలికి రాకుండా కొత్త చట్టాలు తేవాలని కేంద్రాన్ని కోరారు .

# రుణమాఫీ విషయంలో రైతాంగాన్ని కాంగ్రెస్ సర్కార్ మోసం చేసింది.

దేవుళ్ళ మీద ఒట్లు పెట్టుకుని కూడా మాటమీద నిలబడలే...గోరంత రుణమాఫీ చేసి , కొండంత ప్రచారం చేసుకుంటుంది.రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దమ్ముంటే రుణమాఫీ పై శ్వేత పత్రం విడుదల చేయాలి..బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి..
ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:



రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగాన్ని మోసం చేసిందని,దేవుళ్ల మీద ఒట్లు పెట్టుకొని కూడా మాట మీద నిలబడలేదని, గోరంత రుణమాఫీ చేసి, నిస్సిగ్గుగా కొండంత ప్రచారం చేసుకుంటుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి విమర్శించారు. శనివారం జమ్మికుంటలో స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి నిర్వహించిన సమావేశంలో రైతు రుణమాఫీ అంశంపై మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు సోనియా గాంధీ పుట్టిన రోజు కానుకగా డిసెంబర్-09 నాటికి 40వేల కోట్ల రూపాయల రైతు రుణ మాఫీ ఏకకాలంలో చేస్తాన్నన్న రేవంత్ రెడ్డి మాట మీద నిలబడలేదన్నారు.'డిసెంబర్-09న రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చలేక పార్లమెంట్ ఎన్నికల ముందు మరో నాటకానికి తెరలేపిందని, . ఆగస్టు-15తేదీ వరకూ 31వేల కోట్లు మాఫీ చేస్తానని ఎన్నికలలో ఊదరగొట్టి, 9వేల కోట్లు కోత పెట్టిండన్నారు. రుణమాఫీ విషయంలో ఎవరూ నమ్మడం లేదని ప్రతి ఊరి దేవుడి మీద ప్రమాణాలు చేసిండని. సోనియా మీద ఒట్టు పెట్టినా, దేవుళ్ల మీద ఒట్టు పెట్టినా అబద్ధమే నా లక్షణం. మోసమే నా విధానం. మాట తప్పడమే నా నైజం అనే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన నిజస్వరూపాన్ని బట్టబయలు చేసుకున్నడని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిజంగా రెండు లక్షల రుణమాఫీ చేస్తే 22 లక్షల మంది రైతులే ఉంటరా..?. రూ. 17,869 కోట్లు మాత్రమే అవుతాయా?. ఈ ఒక్క విషయంతోనే మీ రుణమాఫీ పచ్చి అబద్దం అని తేలిపోతున్నదని ఆయన ఘాటుగా విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగాన్ని దగా చేశారనన్నది స్పష్టంగా తేలి పోయిందన్నారు. రేవంత్ రెడ్డి రైతు ద్రోహానికి మాత్రమే కాదు.. దైవ ద్రోహానికి పాల్పడ్డారని, రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండి దేవుళ్ల మీద ఒట్టుపెట్టి.. మాట తప్పిన రేవంత్ రెడ్డి చేసిన అపచారానికి వెంటనే ప్రాయశ్చిత్తం చేసుకోవాలన్నారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానికి దమ్ముంటే వెంటనే రుణమాఫీపై శ్వేత పత్రం విడుదల చేయాలని ,అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికి రుణమాఫీ చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు,హుజురాబాద్ నియోజకవర్గ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి,జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్,సింగిరెడ్డి తిరుపతి రెడ్డి,కట్కూరి అశోక్ రెడ్డి,బండి కోటేశ్వర్,గుర్రం సంతోష్,తూర్పాటి భాస్కర్,బండి సంపత్ రాణా ప్రతాప్, వడిగె రాకేష్,మామిడి విజయ్ అడేపు వినయ్ కుమార్,వెంకటేష్,దేవేందర్,రాము,రాజు,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో నమోదు చేయాలని .

**ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి**








18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో నమోదు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి అన్నారు.ఆగస్టు 20 నుంచి బి.ఎల్.ఓ ఇంటింటి సర్వే చేపట్టాలి. అక్టోబర్ 29న ముసాయిదా ఓటర్ జాబితా విడుదల, నవంబర్ 28 వరకు అభ్యంతరాల స్వీకరణ.ఓటరు నమోదు కార్యక్రమం పై రాజకీయ పార్టీలతో సమావేశం.ఓటరు జాబితా సవరణ 2025 పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించిన రాష్ట్ర ముఖ్య ఎన్నికల అదికారి.18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటరు జాబితాలో చోటు కల్పిస్తూ పకడ్బందిగా రుపొందించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి హైదరాబాద్ సీఈఓ కార్యాలయం నుంచి అదనపు సీఈఓ లోకేష్ కుమార్ తో కలిసి ఒటరు జాబితా సవరణ 2025 పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణశ్రీ తో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, జనవరి 1, 2025 ప్రామాణికంగా ఓటర్ జాబితా సవరణ 2025 కట్టుదిట్టంగా నిర్వహించాలని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటరు జాబితాలో చోటు కల్పించేలా కార్యాచరణ అమలు చేయాలని తెలిపారు. జిల్లాలో ఓటరు జాబితా నమోదు ప్రక్రియ పై అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించాలని ఆయన అధికారులకు సూచించారు. ఆగస్టు 20 నుంచి అక్టోబర్ 28 వరకు ప్రీ రివిజన్ నిర్వహించి అక్టోబర్ 29న ముసాయదా ఒటరు జాబితా విడుదల చేయాలని, నవంబర్ 28, 2024 వరకు సదరు జాబితా పై ప్రజల నుంచి అభ్యంతరాలను స్వికరించాలని, రెండు శనివారాలు, ఆదివారాలు ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని , డిసెంబర్ 24, 2024 లోగా అభ్యంతరాలను ,ఓటర్ క్లెయిమ్స్ ను పూర్తి స్థాయిలో పరిష్కరించి, జనవరి 6 ,2025 న తుది ఓటరు జాబితా రుపోందించాలని తెలిపారు.ఆగస్టు 20 నుంచి అక్టోబర్ 18,2024 వరకు బూత్ స్థాయి అధికారులు పోలింగ్ కేంద్రాల వారిగా ఇంటింటికి తిరుగుతూ ఓటరు ధృవీకరణ చేపట్టాలని, ఓటరు జాబితాలో అవసరమైన చోట పాత ఫోటోలను తొలగించి ఓటర్ల నూతన ఫోటోలు అప్లోడ్ చేయాలని, జనవరి 1,2025 నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు చేయాలని అన్నారు. అక్టోబర్ 19 నుంచి అక్టోబర్ 28 వరకు జనవరి ఒకటి 2025 ప్రామాణికంగా 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పిస్తూ ముసాయిదా జాబితాన్ని రూపొందించాలని అన్నారు. ఓటర్ల జాబితాలో ఉన్న లాజికల్ పొరపాట్లు, డెమో గ్రాఫికల్ పొరపాట్లను పూర్తి స్థాయిలో సవరించాలని అధికారులను ఆదేశించారు.మరణించిన ఓటర్ల వివరాలను, శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్ల వివరాలను ఓటర్ జాబితా నుంచి ఫారం 7 ద్వారా తొలగించాలని అన్నారు. 1500 మంది ఓటర్లకు మించి ఉన్న పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ చేయాలని , అవసరమైన చోట నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు. ఓటర్ జాబితాలో ఉన్న మల్టీ ఎంట్రీలను తొలగించాలని, అదేవిధంగా ఓటర్ కార్డు పై ఉన్న పొరపాట్లు పరిష్కరించాలని కలెక్టర్ లకు సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న 79 వేల 822 ఫారం 8 దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సీఈఓ ఆదేశించారు. ఓటరు నమోదు కు సంబంధించి ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం వారిగా ప్రత్యేక కార్యక్రమాలు రుపొందించి అమలు చేయాలని సూచించారు. ఓటరు నమోదు కార్యక్రమానికి సంబంధించి జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించాలని అన్నారు .

ఈ వీడియో కాన్ఫరెన్సు లో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, వి.హనుమా నాయక్ ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

# సుల్తానాబాద్ లో ఘనంగా రైతు సంబరాలు.

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్





రైతన్నల రుణ భారం విముక్తి చేసిన కాంగ్రెస్ సర్కారుకు కృతజ్ఞతలు తెలుపుతూ ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించిన పెద్దపల్లి ఎమ్మెల్యే.తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ పై హర్షం వ్యక్తం చేస్తూ సుల్తానాబాద్ పట్టణంలోని తెలంగాణ చౌరస్తా నుండి వైశ్యభవన్ వరకు రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు రెండు లక్షల రూపాయలరుణమాఫీ చేస్తామని ఎన్నికల సమయంలోని వరంగల్ డిక్లరేషన్ లో హామీ ఇచ్చిన విధంగా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసి చూపించారని అన్నారు. రుణమాఫి పై కృతజ్ఞతగా సుల్తానాబాద్ కేంద్రంలో రైతులతో కలిసి ఘనంగా ర్యాలీ నిర్వహించామనిఅన్నారు. గత ప్రభుత్వాలు చేయని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ చేసిందని కొంత మంది రైతులకు సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ కాని వాటిని కూడా తొందరలోనే రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు.సీ.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు.సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలోని ఆర్యవైశ్య భవన్ లో శనివారం రోజున సుల్తానాబాద్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వారు అనారోగ్యం కారణంగా వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందగా వారికి అయినటువంటి ఖర్చులకు సిఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న వారికి రూ.60,00,000/- లక్షల విలువ గల 236 సీ.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులతో కలిసి అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్బంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ,గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న నిరుపేదల కోసం స్వయంగా నేనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి పెద్దపల్లి నియోజకవర్గానికి సంబందించిన సీ.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులను మంజూరు చేయించడం జరిగిందన్నారు. అదే విధంగా ఈరోజు శనివారం రోజున సుల్తానాబాద్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సీ.ఎం.ఆర్.ఎఫ్ లబ్ధిదారులకు రూ. 60,00,000/- విలువ గల చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న రైతు రుణమాఫీ ని చూసి బిఆర్ఎస్ నేతలు ఓర్చుకోలేక అసత్యపు ప్రచారాలు చేస్తున్నారన్నారు.బి.ఆర్.ఎస్ పార్టీ ప్రభుత్వంలో ఉన్నప్పుడు రుణమాఫీ ఎక్కడ, ఎంతవరకు జరిగిందో బి.ఆర్.ఎస్ నేతలు చూపెట్టాలని విమర్శించారు. వచ్చే ఖరీఫ్ సీజన్లో సన్న వడ్లు పండించిన రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 500/- బోనస్ చెల్లిస్తుందని హామీ ఇచ్చారు.ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన విధంగా ఆరు గ్యరెంటిలని కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల వారీగా నెరవేరిస్తున్నమని అన్నారు. అనంతరం ప్రజా సంక్షేమానికి పాటుపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలందరూ ఆదరించాలని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, సీ.ఎం.ఆర్.ఎఫ్ లబ్ధిదారులు, రైతులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## రామగిరి ఖిల్లాను పర్యాటక కేంద్రంగా ప్రకటించాలి.బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సురేష్ రెడ్డి.

ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లిచారిత్రక కట్టడాల పరిరక్షణలో పాలకుల నిర్లక్ష్యం,కాకతీయుల శిల్పసంపదకు ప్రతీక,అద్భుత వనమూలికలకు నిలయం.



ప్రాచీన చరిత్రకు సాక్ష్యంగా నిలుస్తున్న కట్టడాల పరిరక్షణలో రాష్ట్ర పాలకులు ఘోరంగా విఫలం అయ్యారని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రానికి 22కిలోమీటర్ల దూరంలో ఉన్న రామగిరిఖిల్లాను పర్యాటక కేంద్రంగా ప్రకటించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో సురేష్ రెడ్డి మాట్లాడుతూ, 12వ శతాబ్దంలో కాకతీయులకాలంలో రామగిరికొండపై నిర్మించిన రామగిరికోట కాకతీయుల శిల్ప, సాంస్కృతిక సంపదకు తార్కాణంగా నిలుస్తుందన్నారు. దట్టమైన అటవీ ప్రాంతంలో ఉన్న కోటను వీక్షించడానికి శ్రావణమాసంలో పెద్ద ఎత్తున సందర్శకులు వచ్చి ఇక్కడి రాతి కట్టడాలు, శిల్ప కళానైపుణ్యాన్ని చూసి ఆనందపడుతారని తెలిపారు. గొప్ప సంస్కృత కవులలో ఒకరైన కాళిదాసు, రామగిరికోట ద్వారా మేఘదూత గేయ పద్యాన్ని రచించారని వివరించారు. రామాయణ కావ్యంలో సైతం రామగిరికోట ప్రస్తావన ఉందని పేర్కొన్నారు. కోట ప్రాంతంలో పెద్ద సంఖ్యలో ఔషధ మొక్కలు లభిస్తున్నాయని, ఔషద మొక్కల ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని ఈ అడవిని ఔషధమొక్కల సంరక్షణ కేంద్రంగా ప్రకటించాలని సూచించారు.పట్టించుకోని జిల్లా నేతలు..ప్రాచీన చరిత్రకు ఆధారభూతంగా నిలుస్తున్న కట్టడాలను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని సురేష్ రెడ్డి అభిప్రాయపడ్డారు. జిల్లా నుండి జాతీయ స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో చక్రం తిప్పే నేతలు ఉన్నప్పటికీ రామగిరిఖిల్లా పట్ల వివక్ష చూపడం అన్యాయమన్నారు. నిత్యం అద్భుత ఖిల్లా మీదుగా ప్రయాణించే మంత్రులకు ఇది కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ప్రభుత్వం ప్రతిపాదనలు చేయాలి..చారిత్రక కట్టడాల పరిరక్షణ అంశంలో కేంద్రంలోని బిజెపి సర్కారు సానుకూలంగా ఉందని, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపాదనలు పంపిస్తే జాతీయ కట్టడాల పరిరక్షణ జాబితాలో రామగిరిఖిల్లాకు స్థానం లభిస్తుందని సురేష్ రెడ్డి అన్నారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి తమవంతు సహకారం ఉంటుందని స్పష్టం చేశారు.

## ఉపాధి నైపుణ్య శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి

పెద్దపల్లి జిల్లాలో బీసీ విద్యవంతులైన నిరుద్యోగ యువతకు ఉపాధి నైపుణ్య 01.09.2024 నుండి 30.11.2024 వరకు 90 రోజుల నాన్ రెసిడెన్షియల్ ప్రీ స్కిల్స్ డెవలప్మెంట్ అండ్ ట్రైనింగ్ ప్రోగ్రాం ను "ఎల్ జి హెూప్ టెక్నికల్ స్కిల్స్ అకాడమీ, కుషాయిగూడ హైదరాబాదు" ద్వారా 100 మంది అభ్యర్థులకు హైదరాబాదు నందు శిక్షణ ఇవ్వనున్నట్లు, జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎం. అనిల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణ కాలం పూర్త యిన తర్వాత ఎల్ జి హెూప్ టెక్నికల్ స్కిల్స్ అకాడమీ ద్వారా ప్లేస్ మెంట్ కూడా అందిచబడును. శిక్షణ కాలంలో ఒక్కో అభ్యర్థికి నెలకు రూ.4 వేల చొప్పున 3 నెలల స్టైఫండ్ ను ఈ సంస్థ మంజూరు చేస్తుంది. 18 నుంచి 25 మద్య వయస్సు ఉన్న పదో తరగతి/ ఇంటర్మీడియట్ అభ్యర్థులు పై శిక్షణ కు అర్హులు. అర్హులైన అభ్యర్థులు 09.08.2024 నుండి 24.08.2024 వరకు ఆన్లైన్ ద్వారా దరకాస్తు చేసుకోవచ్చు. తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.5 లక్షలలోపు ఉండాలి. ఎస్.ఎస్.సి. మార్క్స్ మెరిట్ ఆధారం గా ఎంపిక ఉంటుంది. మరిన్ని వివరాలకు 040-24071178 నెంబర్ ను సంప్రదించాలని సూచించారు.

# నిందితుల్ని వెంటనే ఉరి తీయాలి

ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శిజానకి రెడ్డి
హైదరాబాద్ ఆగస్టు 17 ప్రజా గొంతుక ప్రతినిధి



విధులు నిర్వహిస్తున్న డాక్టర్ పై సభ్య సమాజం తలదించుకునే విధంగా అత్యాచారం చేసి. హత్య చేసిన.నిందితుల్ని కఠినంగా శిక్షించి కలకత్తా నడి బొడ్డున డ్యూటీ లో ఉన్న డాక్టర్ పై కొందరు దుండగులు చేసిన అత్యాచారం హత్య.నిందితులను గుర్తించి వారికి. ఉరిశిక్ష విధించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి జానకి రెడ్డి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.. ప్రభుత్వాలు మారిన మహిళలపై అత్యాచారాలు ఆగడం లేదని మహిళలపై జరుగుతున్న దాడులను అత్యాచారాలను అరికట్టాలని వైద్య విద్యార్థిని పై అత్యాచారం చేసిన వారిని శిక్షించి ఆ కుటుంబాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని ఆమె డిమాండ్ చేశారు ఇంత జరుగుతున్న ప్రభుత్వాలు ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్నాయని. ఆమె ఆవేదన వ్యక్తం చేశారు ఎన్ని చట్టాలు వచ్చినా మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆమె తీవ్రంగా విమర్శించారు

## పాస్టర్ పై మతోన్మాదుల దాడిని ఖండిస్తున్నాం



సూర్యాపేట జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు మీసాల గోవర్ధన్

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: గాజులరామారంలో సేవ చేస్తున్న పాస్టర్ దైవప్రసాద్ పై చేసిన దాడిని సూర్యాపేట జిల్లా పాస్టర్స్ ఫెల్లోషిప్ అధ్యక్షులు బ్రదర్ మీసాల గోవర్ధన్ ఖండించారు. ఈ దాడి చేసిన వారిని వెంటనే పోలీసు వారు అరెస్టు చేసి క్రైస్తవులకు భద్రత కల్పించాలని అలాగే గాయపడిన పాస్టర్ కి మెరుగైన వైద్యము అందించి ప్రభుత్వము అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. హుజూర్నగర్ స్థానిక న్యూ లైఫ్ సిలోయం చర్చిలో జరిగిన ప్రత్యేక సమావేశంలో సూర్యాపేట జిల్లా ప్రెసిడెంట్ బ్రదర్ మీసాల గోవర్ధన్, వర్కింగ్ ప్రెసిడెంట్ పాస్టర్ గడ్డం డేవిడ్ రాజు, చీప్ అడ్వైజర్ పాస్టర్ శామ్యూల్ గుండు, కోశాధికారి పాస్టర్ సామ్యూల్ కిరణ్, సూర్యాపేట టౌన్ ప్రెసిడెంట్ పాస్టర్ కరుణాకర్, పాస్టర్ హుజూర్నగర్ నియోజకవర్గ అధ్యక్షులు పాస్టర్ సుధాకర్, సూర్యాపేట రూరల్ అధ్యక్షులు జి, సొలోమోన్ రాజు, హుజూర్నగర్ మండల ఉపాధ్యక్షులు పాస్టర్ కృపానందం, గరిడేపల్లి అధ్యక్షులు పాస్టర్ దేవదానం, చివ్వెంల అధ్యక్షులు పాస్టర్ లింగ నాయక్ ఖండించారు. ఇలాంటివి పునరావృత్తమైతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## చిత్రలేఖనంలో జిల్లా స్థాయిలో అవార్డు పొందిన విద్యార్థికి, మరియు చిత్రలేఖనం ఉపాధ్యాయుడుకి సన్మాన కార్యక్రమం

ప్రజాగొంతుక,చౌడాపూర్:

మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరికల్ లో నిర్వహించిన చిత్రలేఖనంలో చౌడాపూర్ మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో కలెక్టర్ చేతుల మీదుగా బహుమతి అందుకున్న మరికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థిని అభిజ్ఞ ను మరియు చిత్రలేఖనం లో మంచి మెలకువలు నేర్పించిన ఉపాధ్యాయులు కమ్మరి పాండు రంగాచారి ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సర్వమంగళ మరియు ఉపాధ్యాయ బృందం శాలువా, పుష్పగుచ్చం తో సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి అన్ని రంగాలలో తమ ప్రతిభను కనబరిచి ఇలాంటి బహుమతులు మరెన్నో అందుకోవాలని,మన పాఠశాల పేరు జిల్లా స్థాయిలో నిలిపినందుకు అభిజ్ఞ,పాండురంగా చారి లకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎం సర్వమంగళ,ఉపాద్యాయులు సరస్వతి,శైలజ మల్లప్ప,పాండు రంగాచారి,రాజు,రామకృష్ణ, మల్లయ్య,విజయ్,శ్రీలక్ష్మి , రత్నమాల,సౌజన్య,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## మండల కేంద్రము లో కల్యాణ లక్ష్మీ,షాది ముబారక్.సీఎంఆర్ఎఫ్. చెక్కులు పంపిణీ



పరిగి ఎంఎల్ఏ రామ్మోహన్ రెడ్డి

ప్రజాగొంతుక,చౌడాపూర్:చౌడాపూర్ మండల కేంద్రంలోని మండల తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో శనివారం రోజున పరిగి శాసనసభ్యులు టి. రామ్మోహన్ రెడ్డి,మండల తాసిల్దార్ ప్రభువులు చేతుల మీదుగా మండల కేంద్రము లో కల్యాణ లక్ష్మీ,షాది ముబారక్,సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్ కుమార్,ఉమ్మడి మండలాల పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు,బీమ్ రెడ్డి,భారత్ కుమార్,నర్సింహా రెడ్డి,దామోదర్ రెడ్డి,మండల యువజన విభాగం అధ్యక్షులు రాము,చాకల్ పల్లి శేఖర్,పెంటయ్య,శివకుమార్ చౌడాపూర్ మండల నాయకులు, కార్యకర్తలు,లబ్ది దారులు,ప్రజలు పాల్గొన్నారు.

## కోల్ కత్తా ఘటనపై నిరసన



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: దేశవ్యాప్తంగా సంచలనం రేపిన పీజీ వైద్య విద్యార్థినిపై జరిగిన అత్యాచార సంఘటనకు నిరసనగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపుమేరకు శనివారం దుమ్ముగూడెం మండల ప్రభుత్వ వైద్యులు, నర్సింగ్ సిబ్బంది నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నర్సాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఒ, జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ చైతన్య మాట్లాడుతూ వైద్య విద్యార్థిని పై జరిగిన సంఘటనపై జ్యుడీషియల్ విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించాలని, దేశవ్యాప్తంగా వైద్యులకు తగిన రక్షణ కల్పించే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొత్త చట్టాలు రూపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ పుల్లారెడ్డి, నర్సాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ సుభాష్ వారి సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన డా.కోట రాంబాబు..

ప్రజా గొంతుక న్యూస్ /బోనకల్ ప్రతినిధి.మంద అశోక్

బోనకల్ మండలం చిన్న బీరువల్లి గ్రామంలో గ్రామస్థులకు ప్రతి ఇంటిలో అందరికీ విష జ్వరాలు వచ్చి కీళ్ల నొప్పులతో భాదపడుతుండగా గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ చంద్ర శ్రీలక్ష్మి కిరణ్ అభ్యర్థన మేరకు మధిర లోని కేవిఆర్ జనరల్ అండ్ ఎమర్జెన్సీ హాస్పిటల్స్ వారి ఆద్వర్యంలో హాస్పిటల్ అధినేత డా.కోట రాంబాబు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో అవసరమైన మందులను సంద్ర కిరణ్ అందించారు.జ్వరాలతో కీళ్ల నొప్పులతో మరియు వివిధ రోగాలతో బాధ పడుతున్న వారికి దాదాపు 500 మందికి రక్త పరీక్షలు ఉచితంగా చేసి వారికి అవసరమైన మందులను అందించారు. అడిగిందే తడువుగా విష జ్వరాలతో సతమతం అవతున్న గ్రామస్తుల భాద అర్థం చేసుకొని వెంటనే వచ్చి ఉచిత వైద్య శిబిరం నిర్వహించి వైద్య సేవలు అందించిన డా కోట. రాంబాబు కు గ్రామస్తులు మరియు ప్రతినిధులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ వైద్య శిబిరం లో గ్రామ మాజీ ఎంపీటీసీ చంద్ర శ్రీలక్ష్మి కిరణ్ బోనకల్ మాజీ జడ్పీటీసీ మోదుగు సుధీర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాలి దుర్గారావు శాంతయ్య యోహాను బాలరాజు బుద్ధ బూపాల్ రవి శివాజీ కొల్లి వెంకటేశం పేతురు, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.



## రైతుల ఎవరూ ఆందోళన చెందవద్దు

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



జమ్మికుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పొనగంటి సంపత్

రెండు లక్షల రుణమాఫీ పిఎసిఎస్ జమ్మికుంట లో 102 మందికి మాత్రమే రుణమాఫీ వచ్చిందని ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పొనగంటి సంపత్ అన్నారు. ఈ సందర్భంగా సంపత్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిందని అందులో కొంతమంది రైతులకు ఈనెల 30వ తారీకు వరకు మీలా రైతులకు రెండు లక్షల రుణమాఫీ అవుతుందని రైతులు ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని అన్నారు. రెండు లక్షల రూపాయల పైబడిన రుణం తీసుకున్న రైతులు రెండు లక్షల రూపాయల రుణమాఫీ కాగా మిగిలిన డబ్బులను సొసైటీకి చెల్లించి సహకరించాలని అన్నారు. రేషన్ కార్డు లేని వారు ఆధార్ కార్డు ద్వారా రుణమాఫీ పొందవచ్చని మీయొక్క ఖాతాలో గాని ఆధార్ కార్డులో గాని ఏమైనా చిన్న చిన్న పొరపాట్లు ఉంటే వెంటనే స్థానిక ఆవాది జమ్మికుంట రైతు వేదికలో ఏఈఓ అందుబాటులో ఉంటారు కావున రైతులు ఎవరైనా కానీ రైతుల వద్దకు వెళ్లి తమ యొక్క పొరపాట్లను సరి చేసుకోవాలని సంపత్ రైతులకు సూచన చేశారు.

## ఆడపిల్లలకు ఆత్మరక్షణ అత్యవసరం

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 17 చిక్కిరి శ్రీకాంత్



రంగారెడ్డి జిల్లా షాద్నగర్లోని పరిగి రోడ్ లో గల యూనిక్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో విద్యార్థులకు ఆత్మరక్షణ కోసం వారానికి రెండు రోజులు కుంగ్ఫూ శిక్షణ ప్రారంభమైంది. ఈ శిక్షణ కార్యక్రమంలో మాస్టర్ అహ్మద్ ఖాన్ బ్రూస్ లీ మాట్లాడుతూ విద్యార్థులకు ఆత్మరక్షణ కొరకు కరాటే, కుంగ్ఫూ విద్యలు చాలా ముఖ్యమైనవన్నారు. ఇలాంటి శిక్షణలో ప్రతి విద్యార్థికి కుంగ్ఫూ, కరాటే నేర్చుకోవాలని, తల్లిదండ్రులు తమ పిల్లలను ఆదిశగా ప్రోత్సహిం చాలని పేర్కొన్నారు. యూనిక్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రధానోపాధ్యాయులు నరేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో వ్యక్తి మృతి



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: మండల పరిధిలోని దుమ్ముగూడెం గ్రామానికి చెందిన పొడకలపల్లి రమేష్(48) అనే వ్యక్తి గుండెపోటుతో శనివారం మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నది. నిరుపేద కుటుంబానికి చెందిన రమేష్ ప్రస్తుతానికి తన కుటుంబంతో ములకపాడు గ్రామంలో ఉంటూ, లక్ష్మీ నగరం గ్రామంలో ఏపీజీవీబీ బ్యాంక్ ప్రక్కన బార్బర్ షాప్ నిర్వహిస్తూ కుటుంబాన్ని వెలదీస్తున్నాడు. రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితుల్లో ఉన్న కుటుంబానికి పెద్దదిక్కు కోల్పోవడంతో ఆయన కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉంది. ఇప్పుడిప్పుడే తన ఇద్దరు కుమారులు తాను చేసే పనిలో సహాయపడుతూ ఉండడంతో వారి ఆర్థిక పరిస్థితులు చక్కబడుతున్నాయి అన్న తరుణంలో ఆయన మృతి కుటుంబానికి తీరని లోటుగా మిగిలింది. ఏది ఏమైనా రమేష్ మృతితో దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆయన కుటుంబాన్ని వారి సామాజిక వర్గానికి చెందిన నాయి బ్రాహ్మణ సంఘ పెద్దలు కానీ, స్వచ్ఛంద సేవా సంస్థలు కానీ ముందుకు వచ్చి ఆదుకుంటారని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. దుమ్ముగూడెం, లక్ష్మీనగరం గ్రామాలలో అందరికీ చిరపరిచితుడుగా, మృదు స్వభావిగా ఉండే రమేష్ మృతిచెందడంతో గ్రామస్తులు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## తను చదువుకున్న పాఠశాలకు తన వంతు సహాయ సహకారంగా బీరువాను బహూకరించిన లాయర్ ఆనంద్ గౌడ్

ప్రజాగొంతుక,చౌడాపూర్:

చౌడాపూర్ మండలం మరికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి (పరిగి)లాయర్ జె.ఆనంద్ గౌడ్ తను చదువుకున్న పాఠశాలకు సహా సహకారంగా 10,000/- రూపాయల బీరువాను బహుమతి గా అందించడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ లాయర్ జె.ఆనంద్ గౌడ్ కి ప్రత్యేక ధన్యవాదాలు అని అన్నారు. ఇలాగే సేవ భావంతో ప్రతి ఒక్క పూర్వ విద్యార్థి తాము చదువుకున్న పాఠశాల కోసం,విద్యార్థుల కోసం,పెన్నులు,టై,బెల్ట్ లు,కుర్చీలు ఇప్పించాలని,నేడు విద్యార్థులకు చేసే సేవ భవిష్యత్ తరాలకు వారి జీవితాలను వెలుగును నింపే దిశగా ఉంటుందని అన్నారు.






## రాఘవేందర్ పై దాడిని ఖండిస్తున్నాం



కాంగ్రెస్ నాయకుల అరాచకాలను సాగనివ్వం

కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్,బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతీ కిరణ్ బూనేటికుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా పూడూరు మండల బీజేపీ అధ్యక్షులు రాఘవేందర్ పై కాంగ్రెస్ నాయకులు చేసిన దాడిని బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతీ కిరణ్ బూనేటి,కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లడంతో వారిని శంషాబాద్ విమానాశ్రయానికి పిలిపించుకొని దాడికి గల కారణాలను తెలుసుకున్నారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పై విషయం ఉన్నత అధికారితో మాట్లాడి మండల అధ్యక్షులు రాఘవేందర్ పై దాడి చేసిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేయాలని పోలీసులకు సూచించారు.అరెస్టు చేయకపోతే నేనే వస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కేశవులు,పరిగి అసెంబ్లీ కన్వీనర్ ఉగ్ర నరసింహ,జిల్లా అధికార ప్రతినిధి రవీందర్,జిల్లా కార్యవర్గ సభ్యులు జాజుల అనిల్, వెంకటయ్య,మండల ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కలకత్తాలో జూనియర్ డాక్టర్ని హత్య చేసి చంపిన నిందితులను వెంటనే శిక్షించాలి.



డాక్టర్ సౌజన్య పరిగి ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)

పరిగి: ఈనెల తొమ్మిది తారీకున ఆర్జీకర్ ఆసుపత్రిలో రాత్రి సమయంలో డ్యూటీలో ఉన్న జూనియర్ డాక్టర్ గారిని అన్యాయంగా పైశాచికంగా కొట్టి అత్యాచారం చేసి చంపేసిన నిందితులను వెంటనే శిక్షించాలని కోరారు డాక్టర్ సౌజన్య. పరిగిలో ఉన్నటువంటి డాక్టర్లు మెడికల్ అసోసియేషన్ స్వచ్ఛందంగా మెడికల్ షాపులను ఆస్పటలను బందు చేసి ర్యాలీ తీసార్. 24 గంటలు ఓపి సేవలను నిలిపివేశారు. నేటి సమాజంలో ఇంకా మహిళలపై అత్యాచారాలు దౌర్జన్యాలు జరుగుతా ఉంటే మహిళలు ఎలా బ్రతకాలి అని ఆవేదనను వ్యక్తం చేశారు. ప్రజలకు సేవ చేయాలనే దృక్పథంతో మంచి చదువులు చదువుతూ ఉంటే డాక్టర్లు ఈ ప్రజలకు సేవ చేయాలని ఉద్దేశం ఉన్న డాక్టర్లని ఇలా చంపితే భవిష్యత్తులో ఎలా ఉంటుంది. డాక్టర్ల చదువులు చదవాలంటేనే భయపడుతుంటారు మహిళలు. మహిళలపై అత్యాచారాలు చేసిన దౌర్జన్యాలు చేసిన వారిని వెంటనే మరణశిక్ష విధిస్తే మరొకసారి ఇలాంటి విషయాలు పునరావృతం కావని తెలిపారు. ఇలాంటి వ్యక్తులను వదిలిపెడితే క్రూర మృగాలుగా తయారై రాబోయే తరాలను నాశనం చేస్తారు. మహిళలకు స్థానం లేకుండా చేస్తారు. కాబట్టి ఇలాంటి వ్యక్తులు మరొక మహిళ దగ్గర వెళ్లాలన్న భయపడాలి. అలాంటి చట్టాలను తీసుకువచ్చి చట్టపరంగా శిక్షిస్తే ,ఇంకో మహిళను గాని ఆడపిల్లలను గాని చూడడానికి భయపడతారు. కాబట్టి ఖచ్చితంగా జూనియర్ డాక్టర్ని చంపిన నిందితులను వెంటనే కఠినంగా శిక్షించి మరణశిక్ష విధించాలని కోరారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత కూడా ఇలాంటి ఘోరాలు జరగడం చాలా బాధాకరం. ఇలాంటి విషయాలు మళ్లీ జరగకుండా ప్రభుత్వాలు జాగ్రత్తలు తీసుకోవాలి.మానవత్వ విలువలను కాపాడాలి మహిళలకు రక్షణ కల్పించాలి ప్రభుత్వాలు అని కోరడం జరిగింది.

## కరెంటు బిల్లును జీరో బిల్లుగా మార్చడానికి గానుఎంపీడీవోఆఫీసును సంప్రదించండి...

భార్గవ రెడ్డి మండల (ఈ)పంచాయతీఆపరేటర్.
ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల జిల్లా.

తెలంగాణరాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన,ప్రజాపాలన దరఖాస్తులో జీరో కరెంట్ అప్షన్ నాట్ అప్లైడ్ అని ఉంటేకరెంటువినియోగదారులువాటిని మార్చు కొనుటకుగానుప్రభుత్వం అవకాశంకల్పించినందున సోమవారం నుండి మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఈ పంచాయతీ ఆపరేటర్ భార్గవ్ రెడ్డినిసంప్రదించి, వినియోగించుకోగలరని పత్రికాప్రకటనలోతెలియజేశారు.



# వైద్యురాలిని చంపిన వారిని ఎన్ కౌంటర్ చేయండి

లిమ్స్ హాస్పిటల్ ఎండీ రాంరాజ్ శంషాబాద్ లో నిరసన సెగ.. లిమ్స్ హాస్పటల్ ఆధ్వర్యంలో ఆందోళన
శంషాబాద్ పట్టణంలో వైద్యుల భారీ ర్యాలీ, ధర్నా
ప్రజా గొంతుక /తెలంగాణ బ్యూరో




కోల్‌కతాలో ఘటనలో జూనియర్ వైద్యురాలిని అత్యంత వాసవికంగా చంపిననరరూప హంతకులను వెంటనే కేంద్ర ప్రభుత్వం ఎన్ కౌంటర్ చేయాలని వైద్య యంత్రాంగం డిమాండ్ చేస్తుంది. కోల్‌కతాలో జూనియర్ డాక్టర్‌పై హత్యాచారం ఘటన దేశ వ్యాప్తంగా కాకరేపుతోంది. దేశంలో వైద్యులంతా ఐక్యమై రోడ్డెక్కారు. ఈ నేపథ్యంలో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీలో లిమ్స్ హాస్పిటల్,ప్రైవేటు వైద్యులు తదితర సిబ్బంది పెద్ద ఎత్తున నిరసన ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. పట్టణంలో కోల్ కతా ఘటనకు నిరసనగా ర్యాలీ నిర్వహించారు. లిమ్స్ హాస్పిటల్ ఎండీ రాంరాజ్ వైద్యుల ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు వైద్యులు మాట్లాడుతూ.. ముందు తమ ప్రాణాలకు రక్షణ కల్పిస్తే.. తాము రోగుల ప్రాణాలు కాపాడతామంటూ వైద్యులు నినదించారు. మరోవైపు వైద్యుల పిలుపుకు . వైద్య విద్యార్థినికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఓవైపు సీబీఐ విచారణ కొనసాగుతుండగా.. త్వరగా విచారణ పూర్తిచేసి..నిందితులను కఠినంగా శిక్షించాలనీ కోరారు. కోల్‌కతాలో జరిగిన ఘటనపై దేశంలో వైద్యులంతా ఏకతాటిపైకి వచ్చారనీ గతంలో ఏవైనా ఘటనలు జరిగేటప్పుడు స్వరాష్ట్రంలో మాత్రమే నిరసనలు జరిగేవనీ తీవ్రత ఆధారంగా దేశ వ్యాప్తంగా నిరసన గళం వినిపిస్తుందని నిందితులను దిశా తరహా ఎన్ కౌంటర్ జరపాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం కోల్‌కతా ఘటనపై ప్రతి ఒక్కరూ న్యాయం కోసం నినదిస్తున్నారనీ మరోవైపు ఈ ఘటనలో నిందితులందరిని తక్షణమే అరెస్ట్ చేయాలనీ డిమాండ్ చేశారు. జూనియర్ డాక్టర్‌పై హత్యాచారం కేసులో ఆసుపత్రిలోని కొందరు వైద్యులు, సిబ్బంది పాత్ర ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నాయనీ కోల్‌కతాలో జూనియర్ డాక్టర్ ఘటనపై లిమ్స్ వైద్యులు నిరసన భారీ స్థాయిలో వ్యక్తం చేశారు..కార్యక్రమంలో పాల్గొన్నవారుడాక్టర్ నిషేత్ రెడ్డి,డాక్టర్ గోవర్ధన్ రెడ్డి,డాక్టర్ సంతోష్,డాక్టర్ అనిల్,డాక్టర్ శ్వేతా,డాక్టర్ రష్మిత,డాక్టర్ స్మిత్ర, తదితరులు పాల్గొన్నారు.

# విద్యానగర్ లో గర్జించిన మహిళా లోకం

200 మంది మహిళలతో మానవహారం
మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి
45 వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ




ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: దేశంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారలను అరికట్టాలని, మహిళలపై అత్యాచారాలు చేస్తూ హత్యలు చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ సూర్యాపేట పట్టణంలోని 45 వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్, లయన్స్ స్ఫూర్తి క్లబ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 200 మంది మహిళలు నినాదాలు చేస్తూ, ర్యాలిగా వెళ్లి రామలింగేశ్వర టాకీసు వద్ద మానవ హారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ మాట్లాడుతూ దేశంలో మహిళలపై అత్యాచారాలు పెరిగిపోతున్నాయని అన్నారు. నేడు ఆడపిల్లలను ఉన్నత విద్య కోసం, ఉద్యోగాల కోసం ఇతర ప్రాంతాలకు పంపాలంటె భయపడే పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. మహిళలపై అత్యాచారాలు చేసే వారిని దుబాయ్ లో మాదిరిగా ప్రజల మద్యలో తల నరికివేయాలని అన్నారు. బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న హింసను అరికట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రెసిడెంట్ ఇరిగి కోటేశ్వరి మాట్లాడుతూ దిశ, నిర్భయ ఇలా మహిళల పై నిత్యం అత్యాచారాలు జరుగుతున్నాయని అన్నారు. కూలిపనికి వెళ్లే మహిళ, చదువుకునే విద్యార్థిని, ఉద్యోగం చేసే మహిళ ఇలా ప్రతి ఒక్కరిపై ఏదో ఒక ప్రదేశంలో, ఏదో ఒక ప్రాంతంలో అత్యాచారాలు, అకృత్యాలు జరుగుతున్నాయని అన్నారు. ఇటువంటి అరాచకాలు జరగకుండా కఠినమైన చట్టాలు తీసుకుని రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యురాలు డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ కలకత్తాలో ఆసుపత్రిలో విధినిర్వహణలో వున్న మహిళా డాక్టర్ పై అతి కిరాతకంగా దాడిచేసి చంపడం చూస్తుంటె దేశంలో మహిళల రక్షణపై మరొకసారి సమాజం భయపడే రోజులు వచ్చాయని అన్నారు. సేవచేసే వైద్యులకు రక్షణ కల్పించాలని, భారత ప్రభుత్వం ప్రత్యేక చట్టాలు తీసుకుని రావాలని అన్నారు. కార్యక్రమంలో లయన్స్ స్ఫూర్తి క్లబ్ మాజి ప్రెసిడెంట్ మద్ది హైమవతి మాట్లాడుతూ చిన్నపిల్లల నుండి వృద్దుల వరకు వయసుతో సంబంధం లేకుండా మహిళలపై నిత్యం అకృత్యాలు జరుగుతున్నాయని, అందులో చాలా సంఘటనలు వెలుగులోకి రావడం లేదని అన్నారు. ఇప్పుడు ఆడపిల్ల పుడితే ఎలా రక్షణ కల్పించాలని తల్లిదండ్రులు భయపడే రోజులు వచ్చాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్నల్ సంతోష్ బాబు తల్లి బిక్కుమళ్ల మంజుల మాట్లాడుతూ సమాజంలో మార్పు రావాలని, మహిళలను గౌరవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంకా పిశిక సువర్ణ , మోత్కూరి స్వప్న , ఉప్పల మంజుల, మిర్యాల కవిత, ఉల్లి సావిత్రి ,కటారి రుచిత, మౌనిక, శ్రీరామదాసు రేణుక, నల్లపాటి సునిత, అనంతుల ఇందిర, మిట్టపల్లి శైలజ, ఆర్ పి విజయ, అంగన్ వాడీ టీచర్ మల్లీశ్వరి, ఉప్పల రాణి , శారదా, గుండా సరస్వతి , భవాని , నాగార్జునమ్మ , కొండేటి స్వాతి , ఎన్నం రాజేశ్వరి , వీరమ్మ , నారాయణదాస్ కవిత , తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ ఆత్మ గౌరవానికి, పౌరుషానికి మారు పేరు.... సర్దార్ పాపన్న గౌడ్... చల్ల నరసింహారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 17 చిక్కిరి శ్రీకాంత్



తెలంగాణ పట్టణ ఆర్థిక మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర్మన్ మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహ రెడ్డి, మాట్లాడుతూ......

తెలంగాణ రాష్ట్రం, ఓరుగల్లు జిల్లా, జనగాం ప్రాంతంలో ఒక సాధారణ కుటుంబంలో జన్మించి గొప్ప బహుజన నాయకుడుగా, అణగారిన, బడుగు బలహీనవర్గాలకు కోసం పరితపించిన గొప్పనాయకుడుగా వెలుగొందారు.ఆనాడు ఇక్కడి ప్రజలను పీడిస్తున్న నవాబు రాజులకు వ్యతిరేకంగా నిలిచాడు... పేద ప్రజలను ఎన్నో అరాచకాలతో, పన్నుల మీద పన్నులు వేస్తూ పేదల రక్తాన్ని పీడిస్తున్న నవాబులకు ఎదురొడ్డి నిలబడి, ప్రజలను చైతన్య పరిచి, అందరినీ ఏకం చేసిన మహానుభావుడు.నవాబులకు అడ్డం తిరిగి యుద్ధం చేసి తన ప్రాణాలను లెక్క చేయకుండా వీరోచితంగా పోరాటం చేసిన గొప్ప యోధుడు సర్దార్ పాపన్న గౌడ్. సర్దార్ పాపన్న గౌడ్ యొక్క చరిత్రను లండన్ కేంబ్రిడ్జి యూనివర్సిటీ ప్రచురించడం అనేది ఆయన చేసిన గొప్ప త్యాగానికి ప్రతీకగా నిలిచింది.ఇంతటి గొప్ప వ్యక్తి మన ప్రాంతంలో జన్మించడం, ఈ రోజు ఆయన జయంతి కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్రం మొత్తం జరుపుకోవడం గొప్ప అదృష్టంగా భావిస్తున్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సరూర్నగర్ డివిజన్ ప్రెసిడెంట్ శంకర్ యాదవ్, దయానంద స్వామి, కె.శ్రీధర్ గౌడ్, డి.ఆనంద్ గౌడ్, కె.బాల్ రాజ్ గౌడ్, నరేష్, యం.ప్రవీణ్, శ్రీకాంత్, స్వరూప, సుభాష్ గౌడ్, ధనరాజ్ గౌడ్, జె.ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.


# సచివాలయ ఉద్యోగికి తెలంగాణ ఐకాన్ అవార్డ్స్ ప్రధానం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :- ఒకవైపు రాష్ట్ర అత్యున్నత పరిపాలన కేంద్ర కార్యాలయం అయిన తెలంగాణ సచివాలయంలో సెక్షన్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తూనే మరోక వైపు మాంగ్ సమాజ్ తెలంగాణ అను సంఘాన్ని స్థాపించి ప్రజలను చైతన్య వంతం చేయడంతో పాటు (టీ.ఎస్. సి.ఎస్.టీ.ఈ.హెచ్.హెచ్.ఏ) అను హెల్పింగ్ హాండ్స్ చారిటీని ఏర్పాటు చేసి ప్రతిభ కల్గిన పేద విద్యార్థుల ఉన్నత విద్యకై ఆపన్న హస్తం అందిస్తూ, పే బ్యాక్ టు సొసైటీ కాన్సెప్టులో సామాజిక సేవ చేస్తూ సచివాలయం పేరును నిలబెడుతున్న గాయక్వాడ్ తులసీ దాస్ మాంగ్ సేవలను గుర్తించి,తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖా సౌజన్యంతో తెలంగాణ వాయిస్ స్టూడియో, తెలంగాణ థియేటర్,మీడియా,రిపేరిటరీ ఆధ్వర్యంలో బిగ్ రీల్స్ సినిమా ఈ వార పత్రిక 25వ సంచిక విడుదల సందర్భంగా రవీంద్రభారతిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో శ్రీ మామిడి హరికృష్ణ, సంచాలకులు, భాషా సాంస్కృతిక శాఖా, తెలంగాణ ప్రభుత్వం, బి.రమేష్,కిషన్ గౌడ్,అధ్యక్షులు,తెలంగాణ థియేటర్,మీడియా రిపేరిటరీ,నిర్మల జగ్గారెడ్డి,ఛైర్పర్సన్,టీ.ఐ.ఐ.సి, తెలంగాణ ప్రభుత్వం వారి చేతుల మీదుగా గాయక్వాడ్ తులసీదాస్ మాంగ్ కి తెలంగాణ ఐకాన్ అవార్డ్స్ 2024 పురస్కారాన్ని ప్రధానం చేసి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ సచివాలయం ఉద్యోగస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# నేటి విద్యా సదస్సు - అభినంద సభ ను విజయవంతం చేద్దాం

ప్రజాగొంతుక/లింగాలఘణపురం:




తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జనగామ జిల్లా శాఖ ఆధ్వర్యంలో 18-08-2024 (ఆదివారం) మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు సేయింట్ మెరీస్ హైస్కూల్ లో విద్యా సదస్సు - అభినందన సభను విజయవంతం చేయాలని సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యెనగందుల వజ్రయ్య,జిల్లా కార్యదర్శి ఉప్పల శ్రీ హరి సంయుక్తంగా లింగాల ఘణపురం మండల అద్యక్షులు మాచెర్ల ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి కంతి రాజయ్య లతో కలిసి విడుద చేసిన ప్రకటనలో ఉపాధ్యాయులను, విద్యాభిమానులను కోరారు. గడచిన జూన్ జులై మాసాల్లో గెజిటెడ్ హెడ్మాస్టర్, స్కూల్ అసిస్టెంట్స్, పీఎస్ హెచ్ ఎం లుగా ప్రమోషన్ పొందిన అలాగే ఈ మధ్య కాలంలో ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయులకు ఆత్మీయ అభినందనలు తెలుపడానికి అభినందన సభ అలాగే విద్యా సదస్సు నిర్వహించబడుతోంది.ఈ సదస్సులో "సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర" , "సమకాలీన జాతీయ ఆర్థిక పరిస్థితులు" అనే అంశాల మీద వక్తలుగా ప్రొఫెసర్ సి.కాశీమ్, ఉపాధ్యాయ ఉద్యమ నాయకులు ఎ.నరసింహ రెడ్డిలు ప్రసంగిస్తారు. ఈ కార్యక్రమానికి టీపీటీయఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వై. అశోక్ కుమార్, పి. నాగిరెడ్డి లు హాజరవుతారు. కావున అధిక సంఖ్య లో ఉపాధ్యాయులు తప్పక హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు పాటుపడాలి



ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు పాటుపడాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని వైట్ హౌజ్‌లో చివ్వెంల మండలం మోదిన్‌పురంకు చెందిన సుమారు 27 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించి మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందిస్తామన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. పార్టీలో చేరిన వారిలో వీరప్ప, వెంకన్న, జాను, సుధాకర్, రామలింగం, రాములు, శ్రీను, గిరి, అంజయ్య, వేణు, బిక్షం, సైదులు, జయమ్మ, కనకమ్మ, లక్ష్మి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ క్లబ్ సెక్రట్రీ కొప్పుల వేణారెడ్డి, నాయకులు ధరావత్ వీరన్న నాయక్, సగరపు ప్రసాద్, చత్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ కీ బిగ్ షాక్

ప్రజా గొంతుక,చౌడాపూర్



చౌడాపూర్ మండల కేంద్రంలో బిజెపి పార్టీకి ఎదురు దెబ్బ పడింది.చౌడపూర్ మండల బీజేవైఎం యువమోర్చా అధ్యక్షుడు శరత్ కుమార్ శనివారం రోజున పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ కండువ కప్పుకొని కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అశోక్ కుమార్ మాట్లాడుతూ యువ నాయకులకు ఎల్లప్పుడు కాంగ్రెస్ పార్టీ గుర్తిస్తాదని,శరత్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం చాలా సంతోషకరమైన విషయమని తెలియజేయడం జరిగింది.శరత్ కుమార్ విద్యార్థుల భవిష్యత్తు కొరకు,విద్యార్థుల సమస్యల కొరకు పోరాడే ఏకైక వ్యక్తి.పేరు పొందిన వ్యక్తి బిజెపి పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరడం చాలా సంతోషకరమైన విషయమని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు అశోక్ కుమార్,పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు,మండల యూత్ కాంగ్రెస్ అద్యక్షులు రాము,రవి నాయక్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు,మండల నాయకులు పాల్గొన్నారు.

## మందమర్రి అదనపు ఎస్ఐ నూనె శ్రీనివాస్ ని కలిసి సన్మానించిన బీజేవైఎం టౌన్ ప్రెసిడెంట్ సంతోష్ రామ్

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా :



మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం రామకృష్ణాపురం పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐగా విధులు నిర్వహించిన నూనె శ్రీనివాస్ కి ఎస్ఐగా ప్రమోషన్ వచ్చి మందమరి పోలీస్ స్టేషన్ కి ట్రాన్స్ఫర్ అయిన సందర్భంలో వారిని కలిసి శాలువతో సన్మానించిన బీజేవైఎం టౌన్ ప్రెసిడెంట్ సంతోష్ రామ్

## ఆశ్రమ పాఠశాలను సందర్శించిన ఏ టి డి ఓ



ప్రజా గొంతుక ప్రతినిధి /దుమ్ముగూడెం: లక్ష్మీ నగరంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల రేగుబల్లి -1 ను భద్రాచలం ఏ టి డి ఓ జి.అశోక్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల తరగతులను,రికార్డులను వంటశాలను, భోజనశాలను ఆయన పరిశీలించారు. ఎఫ్ ఏ -1 లో వచ్చిన మార్కులను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల మరియు వసతి గృహ పరిసరాలను పరిశీలించి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఎస్ .సావిత్రి, వార్డెన్ జానకి పాల్గొన్నారు.

## మహేశ్వరం పట్టణానికి మహార్దశ



ట్రాఫిక్ నియంత్రణకు బైపాస్ రోడ్డుకు ప్లాన్.
భూసేకరణ కోసం రైతులతో మాట్లాడుతా : కేఎల్ఆర్
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 17 చిక్కిరి శ్రీకాంత్

మహేశ్వరం పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు బైపాస్ రోడ్డు వేయాలని స్థానికులు.. కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డిని కోరారు. వెంటనే స్పందించిన కేఎల్ఆర్.. రోడ్డు మార్గం ఏర్పాటుకు భూ పరిశీలన చేశారు. రైతులతో మాట్లాడి బైపాస్ రోడ్డు వేసేందుకు సుముఖత వ్యక్తం చేశారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా బైపాస్ రోడ్డు వేసేందుకు కృషి చేస్తానని లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు.శివగంగా ఆలయం, దర్గా వల్ల రోడ్డు విస్తరణకు అడ్డంకులు ఏర్పడ్డాయి. మహేశ్వరం దినదినాభివృద్ధి చెందుతుండటం వల్ల బైపాస్ రోడ్డు వేయటమే శరణ్యమని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి సహా మహేశ్వరం మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఒదిగి ఎదిగిన జ్ఞాన కుసుమం దొంతగాని నాగలత

ప్రజా గొంతుక న్యూస్ హుజూర్నగర్

సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలంలోని మారుమూల పల్లె సర్వారం గ్రామంలో ఉన్నత చదువులు చదివినప్పటికి ఎక్కువ సంఖ్యలో యువత పోస్టల్ డిపార్ట్మెంట్ లో కొలువు తీరుతున్నారు ఇదే తొవ్వలో ఇదే గ్రామానికి చెందిన దొంతగాని నాగలత తండ్రి వెంకయ్య తల్లి నర్సమ్మ భర్త గుండు మధు( కీతవారి గూడెం)ఇటీవల పోస్టల్ డిపార్ట్మెంట్ పోస్టులకు (పోస్టల్ అసిస్టెంట్స్ పిఏ)సంబంధించి నిర్వహించిన పరీక్ష ఫలితాలలో దేశ వ్యాప్తంగా తెలంగాణ రీజియన్ లో రాష్ట్ర స్థాయి లో 38 వ ర్యాంకు సాధించి పీఏ గా ఎంపికైంది.తన విద్యాభ్యాసం అంతా గ్రామీణ ప్రాంతాల్లో,జనంఫల్లి సంక్షేమ పాఠశాల, ఇంటర్మీడియట్ నల్గొండ గౌతమి జూనియర్ కళాశాల, ఉస్మానియా యూనివర్సిటీ ఆంధ్ర మహిళా సభ కళాశాలలో బయోటెక్నాలజీ లో డిగ్రీ చదివారు.పోస్టల్ డిపార్ట్మెంట్ లో తొలుత బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ గా ఉద్యోగం రావడం, వివాహం కావడంతో డిగ్రీ మధ్య లోనే ఆపి వేయవలసి వచ్చింది.ఇద్దరు కుమారులు ఉన్నప్పటికీ మొక్కవోని ధైర్యంతో పోస్ట్ మెన్ గా కూడా విధులు నిర్వహిస్తున్నారు.ఈ క్రమంలో ఇటీవల జరిగిన పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఉద్యోగం సాధించారు.ఈ ఎంపికకు తల్లిదండ్రులు ,భర్త, కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన బంధుమిత్రులు, స్నేహితులు, డిపార్ట్మెంట్ అధికారులకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.భవిష్యత్ లో పోస్టల్ డిపార్ట్మెంట్ లో అత్యున్నత అధికారిగా ఉద్యోగం సాధించడమే తన లక్ష్యమని ఆమె అన్నారు వీరి ఎంపిక పట్ల అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.



## కాట్రగడ్డ శ్రీనివాస్ ను ఘనంగా సన్మానం చేసిన దబ్బటి శేఖర్

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



చౌటుప్పల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ గా పని చేస్తున్న కాట్రగడ్డ శ్రీనివాస్ ఇండియన్ పోలీస్ మెడల్ ను గోల్కొండ కోటలో జరిగిన 78వ స్వాతంత్ర దినోత్సవం వేడుకల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా స్వీకరించారు ఈ సందర్భంగా కాట్రగడ్డ శ్రీనివాస్ నివాసంలో సమాచార హక్కు రక్షణ చట్టం-2005 యాదాద్రి భువన జిల్లా అధ్యక్షులు దబ్బటి శేఖర్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ తన వృత్తినే దైవంగా భావించి ప్రజలలో మంచి పేరు సంపాదించుకున్నారు ఇండియన్ పోలీస్ మెడల్ రావడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు.

## ప్రభుత్వం ఇస్తున్నా సెప్టి మోకులను వినియోగించుకోవాలి : బీసీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి



ములుగు ఆగస్టు 17 : సేఫ్టి మోకులు వినియోగించుకొని ప్రమాదాలు నివారించుకోవాలని బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి రవీందర్ రెడ్డి. ఎక్సైజ్ సీఐ సుదీర్ కుమార్ గీత కార్మికులకు పిలుపు నిచ్చారు. జంగాలపల్లి గ్రామంలో,తాటి వనంలో సేఫ్టి మోకుల ట్రైనింగ్ పై ట్రైనర్స్ తో డెమోశిక్షణ కార్యక్రమం 10 మంది గీత కార్మికులకు ఇవ్వడం జరిగింది. ఈ సందర్బంగా కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్, జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ లు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ, కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర వ్యాప్తంగా మూడు సంవత్సరాల పోరాటం ఫలితంగానే ప్రభుత్వం సేఫ్టి మోకులు అందించడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్బంగా సెఫ్టి మొకుల కోసం నిరంతరం కృషి చేసిన బీసీ సంక్షేమ శాఖ రాష్ట్ర సెక్రటరీ బుర్ర వెంకటేశం ఐఏఎస్, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపెల్లి కృష్ణ రావు, బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు రమణ గౌడ్ ప్రధాన కార్యదర్శి బెల్లకొండ వెంకటేశ్వర్లు గౌడ్ లకు ప్రత్యేకంగా ధన్యవాద ములు తెలిపారు.. ఈ సందర్బంగా ట్రైనింగ్ ట్రైనర్స్. రాకేష్ ,ప్రవీణ్ ,తాళ్లపల్లి నర్సయ్య గౌడ్ ను కేజీ కేఎస్ ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో సంఘం గౌరవ అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్ ,కుమార్ గౌడ్ ,కక్కెర్ల అశోక్ గౌడ్ ,రుద్ర బోయిన మల్లేష్ గౌడ్ ,రవీందర్ గౌడ్, సారయ్య గౌడ్. రంగు సత్య నారాయణ గౌడ్ ,పులి రమేష్ గౌడ్, తదితర కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రక్షాబంధన్ గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో.

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



అన్నా చెల్లెల అనుబంధానికి ప్రతీకగా జరుపుకునే రక్షాబంధన్( రాఖీ పండుగ) ను శనివారం రోజున చౌటుప్పల్ పట్టణ పురపాలక పరిధిలోని గ్రీన్ గ్రో పాఠశాల యందు రోజున ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారి విద్యార్థిని విద్యార్థులు తమ హస్తకలతో చక్కని రాఖీలను తయారుచేసి తోటి విద్యార్థులకు రాఖీలు కట్టి, మిఠాయిలు తినిపించుకొని ఒకరికొకరు అభినందనలు తెలుపుకున్నారు ఒకరికొకరం కలకాలం రక్షగా, స్నేహంగా ఉండాలని భగవంతుని ప్రార్థించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్పర్సన్ శ్రీమతి బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి గారు పాల్గొని విద్యార్థులను దీవించి రక్షా బందన్ పండుగ ప్రశస్థిని తెలియజేసి అందరికీ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాల డైరెక్టర్ ఎస్ లక్ష్మి గారు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ప్రజా గొంతుక కవి శీర్షిక

### తల్లీ మమ్మల్ని మన్నించు..!

తల్లీ మమ్మల్ని మన్నించు!
మా నిస్సహాయతకు క్షమించు!

నలుగురినీ కాపాడేందుకు
నిద్రాహారాలు మరిచి
సేవలందిస్తున్న నిన్ను..
అదే నలుగురూ కలిసి
క్రూరంగా చెరిచి చంపేస్తుంటే
చూస్తూ ఊరికే ఉన్నాం..
తల్లీ మమ్మల్ని మన్నించు!
మా చేతకానితనాన్ని క్షమించు!
ముప్పైఆరుగంటలు
ఇంటి మొహం చూడకుండా
పేషంట్లను కాపాడుతున్న నిన్ను..
అర్ధరాత్రి దాటాక అసురులు
చిత్రహింసలు పెడుతూంటే
ఆర్తనాదాలు వినక నిద్రపోయాం..
తల్లీ మమ్మల్ని మన్నించు!
మా మొద్దునిద్రను నువ్వేవదిలించు!
పగిలిన కళ్ళద్దాలు గుచ్చుకొని
నీకళ్ళలోంచి కారిన రక్తం
వైతరిణిలా భయపెడుతోంది..
పటపటమని విరిగిన
నీ ఎముకల శబ్దం మాకు
గుండె పగిలేలా చేస్తోంది..
తల్లీ మమ్మల్ని మన్నించు!
మా పిరికితనాన్ని గమనించు!
గజానికొక్క గాంధారీపుత్రుడు
వలపన్ని చెరపడుతోంటే
కాపాడేందుకు రాడే అర్జునుడు..
ద్రౌపతి మాన సంరక్షణకు
చీరలిచ్చి కాపాడిన కృష్ణుడు
ఎందుకనో తనని వదిలేశాడు..
తల్లీ మమల్ని మన్నించు!
నీ రక్షణకు నువ్వే నడుంకట్టు!
భగతసింగ్ పక్కింట్లో మాత్రమే
పుట్టాలని కోరుకొనే
కరుడుకట్టిన స్వార్థపరులం..
నువ్వు మాఇంట్లో పుట్టిన
ఆడబిడ్డ కానందుకు
సిగ్గులేకుండా సంతోషిస్తున్నాం..
తల్లీ మమ్మల్ని మన్నించు!
మా స్వార్థాన్ని దయతో క్షమించు!
సరిహద్దులో సైనికుడు
ఆదమరిచి నిద్రిస్తే
దేశరక్షణకే అది పెనుప్రమాదం..
విరక్తిచెందిన వైద్యుడు
తెల్లకోటు స్టెతస్కోపు విసిరేస్తే
లోకానికే ప్రళయమని తెలియనోళ్ళం..
తల్లీ మమ్మల్ని మన్నించు!
మా నిరాసక్తతను నువ్వే వదిలించు!
పూల పరిమళాలను
ప్రపంచానికి అందివ్వాలని
ప్రయత్నిస్తుంటే నువ్వు..
వేర్లతోసహా నరికేసి
చెట్టును కూల్చే రాక్షసులను
జాగ్రత్తగా మేము కాపాడుతున్నాం..
తల్లీ మమ్మల్ని మన్నించు!
మా నిర్లిప్తతకు మొహంపై ఉంచు!
కలకత్తా క్రూరత్వానికి కన్నీళ్ళతో కన్నుమూసిన చిట్టితల్లికి అశ్రునివాళితో....

ఘంటసాల పెంటయ్య తెలుగు బోధకులు, ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల కొత్తపల్లి, వికారాబాద్ జిల్లా.



# మాన్ సింగ్ తండా పాఠశాల విద్యార్థులకు దాతలచే ప్రొజెక్టర్, నోట్ బుక్ ల వితరణ

ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కే అనిల్ కుమార్, ములుగు.



ములుగు మండలంలోని, డి ఎస్ టి పి ఎస్, మాన్ సింగ్ తండా పాఠశాలకు దాతల సహకారం తో వితరణ చేసిన ప్రొజెక్టర్ ను మండల విద్యాశాఖ అధికారి సామల శ్రీనివాస్ ప్రారంభించడం జరిగింది. దాతల సహకారం తో సమకూర్చిన నోట్ బుక్ లు, స్టేషనరీ సామగ్రిని విద్యార్థుల కు ఎంఈఓ, చే పంపిణీ చేయడం జరిగింది.

అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి పింగిలి స్వప్న అధ్యక్షత న ఏర్పాటు చేసిన సమావేశంలో గౌరవ ఎంఈఓ మాట్లాడుతూ, ఎంతో పెద్ద మనసుతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల విద్యాభివృద్ధిని కాంక్షిస్తూ, పాఠశాలకు ప్రొజెక్టర్ ను, నోట్ బుక్స్ స్టేషనరీని అందజేయడం చాలా అభినందనీయమని అన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రొజెక్టర్ ను బహుకరించిన దాతలు బానోత్ రవీందర్, నూనవత్ సూర్య, వీక్షిత్ రెడ్డి గార్లకు ,అదే విదంగా నోట్ బుక్ మరియు స్టేషనరీ సామగ్రి ని వితరణ చేసిన మై ఫ్రెండ్ ఆర్గనైజేషన్ వారికి పాఠశాల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ధాతలను అతిధులు ఎంఈఓ చే సన్మానించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వజ్జ తిరుపతి, పాఠశాల ఉపా ధ్యాయురాలు క్రిష్ణ కుమారి, ఉపాధ్యాయులు మోహన్, శేఖర్, సి ఆర్ పి తిరుమల, గ్రామ పెద్దలు తల్లిదండ్రులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దోషులను కఠినంగా శిక్షించాలి

ప్రజా గొంతుక చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం కేంద్రంలో కోల్కతాలో ప్రభుత్వ వైద్యశాలలో డ్యూటీ డాక్టర్ పై అఘాయిత్యం చేసి పాశవికంగా హత్య చేసిన ఘటనను తీవ్రంగా ఖండిస్తూ గ్రామీణ వైద్యుల సంఘం చౌటుప్పల మండల కమిటీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ చర్యలను తీవ్రంగా ఖండించింది. డాక్టర్ మౌమితా దేబ్ నాథ్ ను పాశవికంగా అత్యాచారం చేసిన దుండగులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని ఇటువంటి సంఘటనలు మళ్ళీ పునరావడం కాకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని డాక్టర్ల పట్ల వైద్య సిబ్బంది పట్ల ఎవరైనా చట్ట వ్యతిరేక కార్య కలాపాలకు,చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడ్డ వారిని ఉపేక్షించకుండా కఠిన చర్యలు తీసుకొని వారికి తగిన శిక్షలు వేయాలని చౌటుప్పల మండల గ్రామీణ వైద్యుల సంఘం కోరింది. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యులకు సంఘం మండల కమిటీ అధ్యక్షులు గట్టు సుధాకర్ గౌరవాధ్యక్షులు సత్యనారాయణ యాదగిరి జిల్లా ఉపాధ్యక్షులు నలపరాజు లింగయ్య జోనల్ అధ్యక్షులు బొమ్మిడి సత్తిరెడ్డి ప్రధాన కార్యదర్శి ప్రసాద్ ఉపాధ్యక్షులు మైలారం రాజు పసుల యాదయ్య భాస్కర్ గట్టు మల్లేష్ సాతిరి శ్రీధర్ ఉదయ్ కృష్ణ లక్ష్మణ్ నరసింహ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

# బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా :




మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు పిలుపుమేరకు బిజెపి మహిళా మోర్చాపట్టణ అధ్యక్షురాలు పాకాల శ్రీలత ఆధ్వర్యంలో కోల్కత్తాలో జూనియర్ డాక్టర్ మీద జరిగిన అత్యాచారం మరియు హత్యకు నిరసనగా రామకృష్ణాపూర్ పట్టణంలోని రాజీవ్ చౌక్ నుండి బీజోన్ సెంటర్ వరకు క్యాండిల్ ర్యాలీ తీసారు వారు మాట్లాడుతూ జూనియర్ డాక్టర్ మీద అత్యాచారం మరియు హత్య చేసిన వారిని వెంటనే ఉరితీయాలని వారు డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు జోగుల శ్రీదేవి బిజెపి మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వాణి శ్రీ బిజెపి జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు వేముల సరస్వతి. బిజెపి మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు స్వప్న మహిళా మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యురాలు వైద్య ధనలక్ష్మి బిజెపి మహిళా మోర్చా నాయకురాలు సరస్వతి రాచకొండ శారద తోట పద్మ వేముల స్వాతి మహిళా నాయకురాలు గాజంగి రమాదేవి జి రెడ్డి స్రవంతి శ్రీపతి కల్పన

బిజెపి పట్టణ అధ్యక్షులు వేముల అశోక్ బిజెపి రాష్ట్ర నాయకులు ఆరుమళ్ల పోశం ఠాగూర్ ధన్సింగ్ ముద్దసాని శ్రీనివాస్ జి రెడ్డి కలదర్ రెడ్డి ఈదునూరు రంజిత్ జంగంపల్లి చంద్రమౌళి వైద్య శ్రీనివాస్ కొండ రాజబాబు హనుమండ్ల సత్యనారాయణ మోత్కూరు దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారదని కలిసిన టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీ నివాస్

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 17 చిక్కిరి శ్రీకాంత్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారద ని మర్యాదపూర్వకంగా కలిసిన టి ఎస్ ఎస్ ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనివాస్. టి ఎస్ ఎస్ ఓ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మీసాల వంశీ

# బిఆర్ఎస్ యువతను ఓట్లు అడిగాం అనడం హాస్యాస్పదం

## యూత్ కాంగ్రెస్ డివిజన్ ఉపాధ్యక్షుడు లంకా శివకుమార్

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:

దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ భద్రాచలం డివిజన్ ఉపాధ్యక్షులు లంక శివకుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బి ఆర్ఎస్ పార్టీ దుమ్ముగూడెం మండల యూత్ అధ్యక్షులు యువతని కాంగ్రెస్ పార్టీ యువజన సంఘం లో జరుగుతున్న ఎన్నికకు యువతని దూరంగా ఉండమని పిలుపనివ్వడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలపడుతోందని దానికి నిదర్శనం 2024 లో జరిగిన ఎమ్మెల్యే ఎన్నికలు దాని తర్వాత జరిగిన ఎంపీ ఎన్నికలే ఎందుకు నిదర్శనమని తెలిపారు కేవలం యువతను కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలు తెలంగాణలో అమలవుతున్నందున ఇంకా రాబోయే రోజుల్లో బి ఆర్ఎస్ పార్టీ గ్రామంలో సైతం కనుమరుగైపోయే పరిస్థితి నెలకొనడంతో కల్లబొల్లి మాటలతో వారిని మభ్య పెట్టాలని నిన్న జరిగిన విలేకరుల సమావేశంలో వారు విమర్శించడం వారు అవివేకమని తెలిపారు ఇప్పుడు జరగబోతున్న కాంగ్రెస్ పార్టీ యువజన సంఘం విభాగ ఎన్నికలు చాలా ప్రతిష్టాత్మకంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తుందని దానికి పల్లెలు పట్టణాలలో సైతం యువత ఆకర్షితులై సభ్యత్వాలు నమోదు చేయించుకుంటున్నారని తెలిపారు ఇకపై కాంగ్రెస్ పార్టీ ని యువజన సంఘాన్ని విమర్శిస్తే సహించబోమని తెలిపారు ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుకోడి చంటి బుర్రి లావణ్య, కారం నవీన్ ప్రశాంతి., సంపత్ ,చరణ్ సమ్మయ్య, జగదీష్ తదితరులు పాల్గొన్నారు

## అర్హులకు పోడు పట్టాల అందించేందుకు పటిష్ట కార్యాచరణ:: రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయల శాఖ మంత్రి కొండా సురేఖ

## ములుగు జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.




ములుగు ఆగస్టు 17:అర్హులకు పోడు పట్టాల అందించేందుకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయశాఖ మంత్రి కోండా సురేఖ తెలిపారు.

శనివారం రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయశాఖ మంత్రి కోండా సురేఖ హైదరాబాదులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్కతో కలిసి పోడు భూముల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారాసమీక్షించారు. జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటిడిఏ పి.ఓ. చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్ లతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.రాష్ట్రంలో అటవీ భూముల విస్తీర్ణం, ఆర్.ఓ.ఎఫ్.ఆర్ చట్టం, జారీ చేసిన పోడు భూముల పట్టాలు, పెండింగ్లో ఉన్న దరఖాస్తులు మొదలగు వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఉన్నత అధికారులు వివరించారు. ఆర్ఓఎఫ్ఆర్ చట్టం ప్రకారం 13 డిసెంబర్ 2005 నాటికి సాగు చేస్తున్న గిరిజనులు, లేదా 13 డిసెంబర్ 2005 నాటికి మూడు తరాలపాటు సాగు చేసిన గిరిజనేతరులకు పోడు భూముల పట్టా పంపిణి అర్హులని అధికారులు పేర్కొన్నారు. మన రాష్ట్రంలో ఇప్పటి వరకు 2,30,735 మంది అర్హులను గుర్తించి వారికి 6,69,676 ఎకరాల అటవీ భూమి పట్టాలు పంపిణీ చేశామని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయశాఖ మంత్రి కోండా సురేఖ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఇప్పటివరకు ఆమోదించిన ఆర్ఓఎఫ్ఆర్ దరఖాస్తుల పట్టాలు లబ్ధిదారునికి చేరాయో లేదో నివేదిక అందించాలని అధికారులకు సూచించారు. మన రాష్ట్రంలో ఇప్పటివరకు పంపిణీ చేసిన పోడు పట్టాల వివరాలు, పెండింగ్ ఉన్న దరఖాస్తులు, ప్రస్తుతం క్షేత్ర స్థాయిలో సాగు జరుగుతున్న అటవీ భూముల వివరాలతో కూడిన నివేదిక అటవీశాఖ, గిరిజన శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సంయుక్తంగా రూపొందించి సమర్పించాలని మంత్రి ఆదేశించారు. పోడు భూముల పట్టా కోసం పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, అర్హత ఉంటే వారికి పట్టా పంపిణీకి చర్యలు తీసుకో వాలని, సదరు దరఖాస్తును తిరస్కరించే పక్షంలో దానికి గల కారణాలను స్పష్టంగా తెలియజేస్తూ నివేదిక అందించాలని అన్నారు.ఆర్ఓఎఫ్ఆర్ చట్టం ప్రకారం గతం నుంచి సాగు చేసుకుంటున్నా అటవీ భూములకు మాత్రమే పట్టాలు అందించాలని, కొత్తగా రాష్ట్రంలో ఇంచ్ అటవీ భూమి కూడా సాగు చేయడానికి వీలు లేదని, అటవీ భూముల సంరక్షణకు అటవీశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, ఎక్కడా నూతన ఆక్రమణలు జరగడానికి వీలులేదని మంత్రి స్పష్టం చేశారు. ఆర్ఓఎఫ్ఆర్ చట్టం పై ప్రజలకు సంపూర్ణ అవగాహన కల్పించాలని, తెలంగాణ రాష్ట్ర గిరిజనులకు, ఆదివాసీలకు మాత్రమే పట్టాలు మంజూరు చేయాలని, వలస వచ్చి నూతనంగా అటవీ ప్రాంతంలో చెట్లు నరికివేత చేయాలని చూస్తే కఠినంగా వ్యవహ రించాలని మంత్రి పేర్కొన్నారు.రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ, గిరిజనులకు అటవీశాఖ వ్యతిరేకం అనే భావన తొలగించే విధంగా పని చేయాలని అన్నారు. కొత్తగా అడవుల నరికివేత జరగకుండా అటవీ శాఖ అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, అటవీ భూములు చెట్ల నరికివేత వల్ల కలిగే నష్టాలను విస్తృతంగా ప్రచారం చేయాలని మంత్రి తెలిపారు. అటవీ భూముల్లో స్మగ్లింగ్ జరగకుండా పక్కా నిఘా ఏర్పాటు కావాలని మంత్రి సీతక్క ఆదేశించారు.పెండింగ్ పోడు భూముల పట్టా దరఖాస్తులను మరోసారి పరిశీలించాలని సూచించారు. ఆర్ఓఎఫ్ఆర్ చట్ట ప్రకారం అర్హులందరికీ పట్టాలు అందజేయాలని తెలిపారు. అటవీ భూముల అనుమతుల కారణంగా గిరిజన, ఆదివాసీ ప్రాంతాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, రోడ్డు సౌకర్యం, త్రాగు నీరు, ఆసుపత్రి వంటి మౌలిక వసతుల కల్పన పనులకు అటవీ అనుమతులు త్వరగా వచ్చేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధతో ఫాలో అప్ చేయాలని మంత్రి ఆదేశించారు. పట్టాలు మంజూరు చేసిన పోడు భూములలో రైతులు పామ్ ఆయిల్, జీడి మామిడి తోటలు మొదలగు లాభ దాయక పంటలు సాగు చేసేలా రైతులకు అవసరమైన సహకారాలు, సూచనలు అందించాలని మంత్రి తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డి డి పోచ%శీ% సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు చర్యలు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష





**ప్రజా గొంతుక న్యూస్ /పెద్దపల్లి**

ప్రతి వారం కాంప్లెక్స్ లోని 3 పాఠశాలలను తనిఖీ చేయాలి.పాఠశాల విద్యపై కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ లు, సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్.ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పాఠశాల విద్య పై అంతర్గాం , పాలకుర్తి, రామగుండం మండలాల కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ లతో సమీక్షించారు. ఎఫ్.ఎల్.ఎన్. కార్యక్రమం అమలు, కాంప్లెక్స్ పరిధిలో పాఠశాలల మానిటరింగ్, విద్యా బోధన విధానాలు, ప్రస్తుత విద్యా సంవత్సరం రూపొందించుకున్న లక్ష్యాలు మొదలగు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రతి వారం కాంప్లెక్స్ పరిధిలో కనీసం 3 పాఠశాలలను తనిఖీ చేయాలని కలెక్టర్ సూచించారు. కాంప్లెక్స్ పరిధిలో ఉన్న పాఠశాలలో చదివే విద్యార్థుల పట్ల కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ లకు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు.పాఠశాలలకు ఉపాధ్యాయులు సకాలంలో చేరుకునేలా సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హెడ్ మాస్టర్ లకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులు రెగ్యులర్ గా హాజరు కావాలని, హాజరు తక్కువ ఉన్న విద్యార్థులపై శ్రద్ధ వహించి వారి ఇంటికి వెళ్ళి ఫాలో అప్ చేసే విధంగా చూడాలని అన్నారు. పాఠ్యాంశాన్ని విద్యార్థులకు సులువుగా అర్థమయ్యే విధంగా బోధించాలని, దీనికి అనుసరించాల్సిన విధానం గురించి ఉపాధ్యాయులకు అవసరమైన సలహాలు, సూచనలను ఎప్పటికప్పుడు అందించాలని అన్నారు. పిల్లలకు మంచి అలవాట్లు, వ్యక్తిత్వం పెంపొందించే విధంగా నీతి కథలు, మోరల్ స్టడీస్ బోధించాలని, విద్యార్థుల ప్రమాణాలు పెరిగేలా చూడాలని అన్నారు. విద్యా సంవత్సరం ముగిసే నాటికి మన పాఠశాలలో ఉన్న విద్యార్థుల్లో కనీసం 90 శాతం మంది విద్యార్థులు విద్యా ప్రమాణాలను సాధించడమే లక్ష్యంగా మనమంతా పని చేయాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం జిల్లాలోని తహసిల్దార్ లతో రివ్యూ నిర్వహించిన కలెక్టర్ పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యల పై పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా అకడమిక్ అధికారి పీఎం షేక్, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు, తహసిల్దార్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అమరుడు ఆర్మీ జవాన్ కుటుంబాన్ని పరామర్శించిన నల్లగొండ ఎంపీ



**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి //షేక్ షాకీర్//**
**నాగార్జునసాగర్ నియోజకవర్గం//**

నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గంఅనుముల మండలం

మదారిగూడెం గ్రామవాసి ఆర్మీ జవాన్ ఈరేటి మహేష్ ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది. వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను,ఓదార్చి, ప్రగాఢ సానుభూతి, పరామర్శించిన నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి ఆయనతోపాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి, పేరూరు దేవాలయం చైర్మన్ రిక్కల కొండారెడ్డి,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గౌని రాజ రమేష్ యాదవ్, కుందూరు రాజేందర్ రెడ్డి, సాగర్ ప్రసాద్, యూత్ కాంగ్రెస్ అనుముల మండల అధ్యక్షుడు నకిరేకంటి సైదులు మాదిగ, మల్ రెడ్డి భానుచందర్ రెడ్డి, తిరుపతి,లింగాల మహేష్,తదితరులు పాల్గొన్నారు.

# దోషులను కఠినంగా శిక్షించాలి



**ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్**

ఈనెల 9వ తారీఖున ఆర్జీకర్ మెడికల్ కాలేజ్ నందు పలమాలజి పిజి చదువుతున్నటువంటి డాక్టర్ మౌమిత దేబ్నాథ్ వైద్యవిద్యాధిపై జరిగిన అత్యాచారం హత్యకు నిరసనగా సంఘీభావం తెలియజేస్తూ ఈరోజు చౌటుప్పల్ ఐఎంఏ తరఫున నిరసన తెలుపడం జరిగింది ఈ కార్యక్రమంలో ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ శ్రీనివాస ప్రసాద్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ ప్రశాంతి మేడం ట్రెజరర్ కాటమరాజు మరియు మిగతా డాక్టర్లు డాక్టర్ శ్వేత ప్రియాంక డాక్టర్ ఉమామహేశ్వరి డాక్టర్ అలివేలు డాక్టర్ సుభాషిణి డాక్టర్ సుమన్ కళ్యాణ్ డాక్టర్ రాజగోపాల్ డాక్టర్ పాండురంగం డాక్టర్ వీరన్న డాక్టర్ అశ్విని కుమార్ డాక్టర్ వెంకటేశ్వరరావు డాక్టర్ రాజు మరియు ప్రతి యొక్క హాస్పిటల్ నుంచి పారామెడికల్ వైద్య సిబ్బంది ప్రజలు మీడియా మిత్రులు పాల్గొనడం జరిగింది ఇందులో భాగంగా క్యాండిల్ మార్చ్ నిర్వహిస్తూ గాంధీ పార్క్ నుంచి చౌటుప్పల్ బస్టాండ్ వరకు ర్యాలీ తీయడం జరిగింది తర్వాత ఈ సందర్భాన్ని వివరిస్తూ ఐఎంఏ డాక్టర్ లందరూ బాధితురాల ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబానికి తక్షణమే న్యాయం జరగాలని ఇకపై ఇలాంటి సంఘటనలు పునారోతం కాకూడదని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది మరియు వైద్యులపై వైద్య సిబ్బందిపై దాడులు జరిగినట్టయితే ప్రభుత్వం వెంటనే స్పందించి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు